తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
28 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 133
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ఇక అధికారికంగా సదర్ వేడుకలు

- ఏటా ప్రభుత్వమే నిర్వహిస్తుంది
- యాదవ సమాజం రాజకీయంగా ఎదగాలి
- యాదవులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఎన్ని శక్తులు అడ్డొచ్చిన అభివృద్ధి ఆగదు
- ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సదర్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

తరంగాలు హైదరాబాద్
రాష్ట్ర ప్రభుత్వమే ఏటా సదర్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పశుసంపద వృద్ధికి యాదవులు చేస్తున్న కృషి చాలా గొప్పదనీ, వారు రాజకీయంగా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం

-మిగతా 2లో



## రాష్ట్రంలో పాలన గాడి తప్పింది

- మూసీపై రేవంత్‌రెడ్డి ప్రణాళికను బయటపెట్టాలి
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, జి.కిషన్‌రెడ్డి

తరంగాలు హైదరాబాద్
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గాడితప్పిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజల్లోనూ తీవ్ర అసంతృప్తి పెరిగిపోతున్నదని చెప్పారు. మూసీపై తన ప్రణాళిక ఏంటి?

-మిగతా 2లో



## బామ్మర్ది ఫాంహౌస్‌లోనే రేవ్ పార్టీలా?

- అక్కడే ట్విట్టర్ టిల్లు, కుటుంబసభ్యులున్నట్టు సమాచారం
- సుద్దపూసను తప్పించారనే వార్తలు
- సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్న డ్రగ్స్‌పై రాజీధోరణి ఎందుకు?
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

తరంగాలు హైదరాబాద్
బామ్మర్ది జన్వాడ ఫాంహౌస్‌లో రేవ్ పార్టీలా సుద్దపూస ట్విట్టర్ టిల్లు ఇదేంది? అని కేటీఆర్‌ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఆ ఫామ్‌హౌస్ లోనే కేటీఆర్, అతని కుటుంబ సభ్యులున్నట్టు సమాచారముందని తెలిపారు. ఆ సుద్దపూసను కావాలనే కేసు నుంచి తప్పించారనీ, తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహించారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు రాజీరాజకీయాలకు పాల్పడటమని

-మిగతా 2లో



## ఆన్‌లైన్ స్కామ్‌లపై అవగాహన అవసరం

మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ
ఆన్‌లైన్ స్కామ్ లపై ప్రజలకు అవగాహన అవసరమని ప్రధాని మోడీ అభిప్రాయపడ్డారు. ఆదివారం ఆయన 'మన్ కీ బాత్' 115వ ఎపిసోడ్‌లో ప్రసంగించారు. దీపావళి పండగకు ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. డిజిటల్ మోసాలపై ఆందోళన వద్దని మోడీ ప్రజలకు సూచించారు. ఇలాంటి సందర్భం

-మిగతా 2లో



## కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో రేవ్‌పార్టీ..?

- పోలీసుల మూకుమ్మడి దాడి
- రాజ్ పాకాల ఇంట్లోనూ తనిఖీలు, అడ్డుకున్న బీఆర్ఎస్ శ్రేణులు
- పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వివాదం, అరెస్టు
- ఇది రాజకీయ కుట్ర: బీఆర్ఎస్

తరంగాలు శంకర్‌పల్లి, మియాపూర్
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం అర్థరాత్రి రేవ్ పార్టీ జరిగినట్టు తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని

-మిగతా 2లో



## నవంబర్ 26న పార్లమెంట్ ప్రత్యేక భేటీ

రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా..

న్యూఢిల్లీ
రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా నవంబర్ 26న పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకంగా సమావేశం కానున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమో దించిన పార్లమెంట్ సెంట్రల్

-మిగతా 2లో

## ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్‌పై పోరాటం ఆగదు



- హామీలు అమలు చేయలేకనే మా కుటుంబాలపై దాడులు
- గృహ ప్రవేశ ఫంక్షన్ రేవ్ పార్టీ ఎలా అవుతుంది
- సీఎం రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక

తరంగాలు హైదరాబాద్
ఎన్ని కేసులు పెట్టినా, జైళ్లకు పంపినా కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాటం అగదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తన బావమరిది రాజ్ పాకాలకు చెందిన ఫామ్‌హౌస్ దాడి కేసుకు సంబంధించి ఆయన ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. 11 నెలల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర

-మిగతా 2లో



## ఇరాన్‌పై దాడికి పలు దేశాల ఖండన

-పశ్చిమ దేశాలు మౌనం

టెహ్రాన్
ఇరాన్‌పై ఇజ్రాయిల్ దురాక్రమణపూరిత దాడిని పలు దేశాలు ఖండించాయి.పశ్చిమ దేశాలు మాత్రం మౌనం

-మిగతా 2లో

తరంగాలు Tharangalu Daily News Paper

# ఇక అధికారికంగా సదర్ వేడుకలు

(మొదటి తరువాయి)

చేసుకోవాలని చెప్పారు. హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ నేతృత్వంలో తెలంగాణ సదర్ సమ్మేళనం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దున్నపోతు లను అందంగా అలంకరించి, వాటితో పలు విన్యాసాలు చేయించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్ నగరాభివృద్ధిలో యాదవుల పాత్ర ప్రముఖమైనదని చెప్పారు. నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమనీ, ఇకపై ఏటా రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా వీటిని నిర్వహిస్తుందన్నారు. సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాల న్నారు. యాదవులు రాజకీయంగా ఎదగాలనే అనిల్‌కుమార్ యాదవ్‌ను రాజ్య సభకు పంపించామన్నారు. భవిష్యత్‌లో రాజకీయాల్లో యాదవులకు సము చిత స్థానం కల్పిస్తామన్నారు. అప్పట్లో మూసీ పరివాహక ప్రాంతాల్లో యాద వులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారనీ, మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దామనీ చెప్పారు. నగరాభివృద్ధికి యాదవులు అండగా నిల వాలనీ, ఎన్ని దుష్టశక్తులు అడ్డొచ్చినా హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేబాధ్యత కాంగ్రెస్‌పార్టీదేనని అన్నారు. మూసీ పరివాహక ప్రాంత వాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నామని తెలిపారు. కురు క్షేత్రంలో అధర్మం ఓడిందనీ, యాదవులు ధర్మంవైపు నిలబడాలని కోరారు.

# కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో రేవ్‌పార్టీ..?

(మొదటి తరువాయి)



జన్వాడలోని రాజ్ పాకాల ఫామ్‌హౌజ్‌పై ఎస్ఓటీ, మోకిలా పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు మూకుమ్మడిగా శనివారం అర్ధరాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీగా విదేశీ, స్వదేశీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో రాయదుర్గంలోని రాజ్ పాకాలతోపాటు అతని సోదరుని ఇంట్లోనూ ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దాంతో పోలీసులు బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేశారు. ఇదిలా ఉంటే ఇదంతా సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో కేటీఆర్‌పై జరుగుతున్న కుట్రగా బీఆర్ఎస్ నేతలు అభివర్ణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జన్వాడలోని కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఇంట్లో రేవ్ పార్టీ జరుగుతున్నట్టు పోలీసులకు పక్కా సమాచారం అందింది. వెంటనే ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ పార్టీలో 35 మంది పాల్గొనగా.. ఇందులో 21 మంది పురుషులు, 14 మంది మహిళలు ఉన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఈ పార్టీ నడిపించినట్టు సమాచారం. ఈ దాడుల్లో 7 లీటర్ల విదేశీ మద్యం బాటిల్స్‌ను సీజ్ చేశారు. రాజేంద్రనగర్ ఏసీపీ ఆదేశాల మేరకు పార్టీలో పాల్గొన్న విజరు మద్దూరికి మోకిలా పోలీసులు పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్టు సమాచారం. ఈ మేరకు విజరు మద్దూరి ఏ1గా, రాజ్ పాకాల ఏ2గా కేసు నమోదు చేసి మోకిలా సీఐ వీరబాబు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

**రాయదుర్గంలోని రాజ్ పాకాల ఇంట్లోనూ తనిఖీలు**

జన్వాడ ఫామ్‌హౌజ్‌లో రేవ్ పార్టీ నేపథ్యంలో రాయదుర్గంలోని ఒరియాన్ విల్లాలోని రాజ్ పాకాల ఇంట్లో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ రాజ్ పాకాల లేకపోవడంతో కొద్ది సేపు ఎదురుచూశారు. అనంతరం అతను తన సోదరుని ఇంట్లో ఉన్నట్టు సమా చారం రావడంతో అక్కడికి వెళ్లిన ఎక్సైజ్ పోలీసులకు అక్కడా రాజ్ పాకాల ఆచూకీ లభించలేదు. అతను పరారీలో ఉన్నట్టు సమాచారం. కాగా, రాజ్ పాకాల సోదరుని ఇంట్లో కూడా తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, వివేకానందగౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ పోలీసులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. సెర్చ్ వారెంట్ లేకుండా ఎలా దాడులు నిర్వహిస్తారని బీఆర్ఎస్ నేతలు పోలీసులను ప్రశ్నించారు. దాంతో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ.. కేటీఆర్ బంధువులు తమ ఇంట్లో వ్యక్తిగతంగా పార్టీ చేసుకున్నారని తెలిపారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా తమ పార్టీకి సంబంధించిన కుటుంబ సభ్యులపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తనిఖీలు నిర్వహించమని ఏ చట్టం చెప్తుందో పోలీసులు చెప్పాలని ప్రశ్నించారు. ఇలాంటి రాజకీయ కక్షలకు తమ పార్టీ భయపడేది లేదని స్పష్టం చేశారు.

# బామ్మర్ది ఫాంహౌస్‌లోనే రేవ్ పార్టీలా?

(మొదటి తరువాయి)



సిగ్గుచేటని విమర్శించారు. సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్న డ్రగ్స్‌పై రాష్ట్ర సర్కార్‌కు రాజీధోరణి ఎందుకని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులతోసహా రేవ్ పార్టీలో పాల్గొన్న వారందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలనీ, సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీసీ ఫుటేజీ సమాచారం ధ్వంసం కాకుండా చూడాలని కోరారు. ట్విట్టర్ టిల్లు నాచారంలో సొంత డ్రైవింగ్ స్టంట్‌లేంది? డ్రైవర్‌ను 20 కి.మీల దూరంలో ఉంచి సొంత డ్రైవింగ్ స్టంట్ ఎందుకు? అని ప్రశ్నించారు. ఆదివారం ఈ మేరకు బండి సంజరుకుమార్ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బడానేతలతో సహా రేవ్ పార్టీలో ఉన్నవాళ్లందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సప్లరు చేస్తున్న కొందరు అందులో ఉన్నట్టు తెలిసిందన్నారు. హౌంశాఖ సీఎం వద్దే ఉన్నా ఎందుకు సమగ్ర విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్‌తో ఉన్న దోస్తీ వల్లే ట్విట్టర్ టిల్లును వదిలేశారా? అని నిలదీశారు. డ్రగ్స్ రహిత రాష్ట్రమంటే కేటీఆర్ కుటుంబ సభ్యులను తప్పించడమేనా? అని ప్రశ్నించారు. ట్విట్టర్ టిల్లుకు, ఆయన కుటుంబ సభ్యులకు మాత్రమే తెలంగాణలో డ్రగ్స్ తీసుకునే స్వేచ్ఛ నిచ్చారా?అని నిలదీశారు. అక్కడున్న టవర్ లొకేషన్స్ ను గుర్తించాలనీ, కేటీఆర్‌సహా ఆయన కుటుంబ సభ్యుల పాస్ పోర్టులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. వారిని తప్పించిన వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, డ్రగ్స్, గొర్రెల స్కామ్‌ల మాదిరిగానే 'రేవ్ పార్టీ' కేసును నీరుగారు స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర సర్కార్‌కు దమ్ముంటే రేవ్ పార్టీలో పాల్గొన్న 35 మంది పేర్లు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలంటూ పేదల ఇండ్లను కూలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మించిన కేటీఆర్ ఫాంహౌస్‌ను ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. జన్వాఢ ఫాంహౌస్‌లో దాచుకున్న ముఖ్యమైన ఫైళ్లన్నీ ఓ స్టార్ హౌటల్ కు తరలించారని ఆరోపించారు.

# ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్‌పై పోరాటం ఆగదు

(మొదటి తరువాయి)



రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతు భరోసా, రుణమాఫీ, మూసీ సుందరీకణ, ఆరు గ్యారెంటీల అమలు, బంధువులకు అక్రమ కాంట్రాక్టులు కట్టబెట్టడం లాంటి అంశాలపై తమ పార్టీ నేతలు, కార్యకర్తలు చేస్తున్న పోరాటం తట్టుకోలేక తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసినా కేసీఆర్ నేర్పిన ఉద్యమ బాటలో నడుస్తామే తప్ప ఎవరికి తలవంచమని స్పష్టం చేశారు. తాము లేవనెత్తిన అంశాలపై సమాదానం చెప్పలేక కుటుంబ సభ్యులు, బంధువుల మీద కేసులు పెట్టి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. "రాజ్ పాకాల ఉంటున్నది ఫామ్‌హౌస్ కాదు. ఆయన కట్టుకున్న సొంత ఇల్లు. గృహప్రవేశం చేసి బందువులకు చిన్న దావత్ ఇచ్చారు. 70 ఏండ్ల వయసున్న వారి నుంచి రెండేండ్ల పసిపిల్లలున్నారు. అలాంటప్పుడు అది రేవ్ పార్టీ ఎలా అవుతుంది. ఉదయం అబ్కారీ శాఖ అధికారులు ఎలాంటి డ్రగ్స్ దొరక లేదని స్వయంగా చెప్పారు. 14 మందిలో ఒకరికి పాజిటివ్ వచ్చింది. ఆయన ఎక్కడ డ్రగ్ తీసుకున్నారో విచారణ చేయాల్సింది పోయి అందరికి అంటగట్టడం దుర్మార్గం. రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ సర్కార్ చౌకబారు చర్యలకు పాల్పడుతున్నది" అని కేటీఆర్ విమర్శించారు.

# రాష్ట్రంలో పాలన గాడి తప్పింది

(మొదటి తరువాయి)

అసలు డీపీఆర్ ఏది? ఎన్ని భూములను అమ్ముతారు? తదితర ప్రశ్నలకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమీ తేడా లేదని తేలిపోయిందన్నారు. ఇటు ఉద్యోగులు, అటు పోలీసులు, మరోవైపు ప్రజలు, రైతులు, ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. పీఆర్సీ పై ప్రభుత్వానికి స్పష్టత లేదని విమర్శించారు. కానిస్టేబుళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఆరు గ్యారంటీల హామీ విషయంలో నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్న తీరుగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితే బాగా లేదంటున్నారు.. మూసీకి లక్షన్నర కోట్ల రూపాయలు ఎక్కడ నుంచి తెస్తారని ప్రశ్నించారు. మూసీ విషయంలో నల్లగొండ ప్రజలను కాంగ్రెస్ నేతలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో చేసిన దోపిడీ..కాంగ్రెస్ ప్రభుత్వ పది నెలల కాలంలో తారాస్థాయికి చేరుకున్నదని ఆరోపించారు. రియల్టర్లను కాంగ్రెస్ నేతలు వేధిస్తున్నారని విమర్శించారు. హరీశ్‌రావు, కేటీఆర్ నోటికొచ్చినట్టు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. కేటీఆర్ శిఖండి పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. రేవ్ పార్టీపైనా, రాష్ట్రంలో డ్రగ్స్ కేసులపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఫామ్‌హౌస్ ఫైల్స్ కేసీఆర్ కుట్ర అని పోలీసులే చెప్పారని తెలిపారు. గాంధీ స్మృతివనం అభివృద్ధి చేయడంపై తమకేం అభ్యంతరం లేదన్నారు. గాంధీ సామ్యవాద సిద్ధాంతాన్ని తాము కూడా నమ్ముతున్నామని చెప్పారు.

## ఆన్‌లైన్ స్కామ్‌లపై అవగాహన అవసరం

(మొదటి తరువాయి)

ఎదురైతే కాసేపు ఆగి, ఆలోచించి ఆ తరువాత చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు దర్యాప్తు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పనిచేస్తున్నాయన్నారు. డిజిటల్ మోసాలకు సంబంధించిన వీడియోను ప్లే చేసిన ఆయన, ఏ దర్యాప్తు సంస్థలు ఫోన్లు, వీడియో కాల్స్ ద్వారా మిమ్మల్ని సంప్రదించవచ్చన్నారు. నేరగాళ్ల నుంచి కాల్స్ వస్తే 1930 నంబర్ లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ సాయంతో ఫిర్యాదు చేయాలన్నారు. యానిమేషన్, గేమింగ్ పరిశ్రమలపై ప్రశంసల జల్లు కురిపించారు. ఆత్మనిర్భర్ భారత్ ప్రతి రంగంలోనూ అద్భుతాలు సృష్టిస్తోందని అన్నారు. 'స్వయం సమృద్ధి అనేది కేవలం విధానం మాత్రమే కాదు. అది మన అభిరుచి. కొన్నేళ్ల క్రితం ఇండియాలో ఏదైనా క్లిష్టమైన సాంకేతికత అభివృద్ధి చెందుతుందని చెబితే ఎవరూ నమ్మేవారు కాదు. అపహాస్యం చేసేవారు. కానీ, ఇప్పుడు ప్రతి రంగంలోనూ అదుభతాలను చూసి ఆశ్చర్యపోతున్నారు. యువత మన సంస్కృతికి అద్దం పట్టే ఒరిజినల్ ఇండియన్ కంటెంట్ ను రూపొందిస్తోంది. అక్టోబర్ 28న 'వరల్డ్ యానిమేషన్ డే' జరుపుకోనున్నాం. ఇండియా గ్లోబల్ యానిమేషన్ పవర్ హౌస్‌గా మార్చేందుకు సంకల్పించాలి' అని మోడీ పిలుపునిచ్చారు.

# నవంబర్ 26న పార్లమెంట్ ప్రత్యేక భేటీ

(మొదటి తరువాయి)

హాల్లోనే ఉభయసభల సభ్యులు సమావేశమవు తారు. రాజ్యాంగానికి ఆమోదం లభించిన ప్పటి నుంచి ఇప్పటివరకు వివిధ ఆర్టికల్స్, చట్టాల్లో జరిగిన మార్పులు, చేర్పుల గురించిన విషయాలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. కాగా గతంలో నవంబర్ 26న జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించే వారు. అయితే 2015లో అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని ఆ రోజును రాజ్యాంగ దినోత్సవంగా మార్చారు. వచ్చే నవంబర్ 26 నాటికి మన రాజ్యాంగం ఆమోదం పొంది సరిగ్గా 75 ఏండ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో ఆ రోజున పార్లమెంట్ ఉభయసభలను ప్రత్యేకంగా సమావేశపర్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# ఇరాన్‌పై దాడికి పలు దేశాల ఖండన

(మొదటి తరువాయి)

వహించాయి. ఫ్రాన్స్ వంటి దేశం స్పందించినా ఇజ్రాయిల్ దాడిని నేరుగా ఖండించలేదు. శనివారం వేకువ జామున ఇరాన్ రాజధాని టెహ్రాన్ నైరుతి ప్రాంతంపై ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడిని సౌదీ అరేబియా, యుఎఇ, కువైట్, ఖతార్, ఈజిప్టు, యెమెన్,మలేసియా, సిరియా, జోర్డాన్, లెబనాన్ తదితర దేశాలు తీవ్రంగా ఖండించాయి. సౌదీ అరేబియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేస్తూ, ఇజ్రాయిల్ దాడి ఇరాన్ సార్వభౌమత్వాన్ని,అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని పేర్కొంది. ఇజ్రాయిల్ చర్యను ఇరాన్ సార్వభౌమత్వంపై దాడిగానే పరిగణించాలని ఖతార్ వ్యాఖ్యానించింది. ఇజ్రాయిల్ అంతర్జాతీయ చట్టాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని ఖతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ప్రాంత భద్రత, సుస్థిరతను సవాల్ చేసే ఏ చర్యను అంగీకరించబోమని ఈజిప్టు స్పష్టం చేసింది. ఇరాన్‌పై దాడి చేయడం ద్వారా ఇజ్రాయిల్ ఈ ప్రాంతాన్ని పూర్తి స్థాయి యుద్ధంలోకి లాగుతున్నదని టర్కీ పేర్కొంది. ఇరు పక్షాలు సంయమనం పాటించాలని రష్యా కోరింది. జర్మనీ చాన్సలర్ ఒలాఫ్ షుల్జ్ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేయకుండా చూడాలని ఇరాన్‌ను కోరారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ కూడా ఇదే విధంగా స్పందించారు. వివాదాన్ని నివారించడానికి ఇరు పక్షాలు ప్రయత్నించాలని ఫ్రాన్స్ హితవు పలికింది.

**ఇజ్రాయిల్‌కు బుద్ధి చెబుతాం: ఇరాన్**

ప్రతీకార దాడి చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇజ్రాయిల్‌ను ఇదివరకే హెచ్చరించిన ఇరాన్ శనివారం నాటి దాడికి తగు రీతిలో సమాధానమిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని పేర్కొంది. టెహ్రాన్ నైరుతి, పశ్చిమ ప్రాంతాల్లోని వైమానిక, సైనిక స్థావరాలపై ఇజ్రాయిల్ చేసిన దురాక్రమణ పూరిత దాడిని తమ దళాలు చాలా వరకు నిర్వీర్యం చేశాయని , దాడి ప్రభావం చాలా పరిమితమని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ ఆరాగ్చి తెలిపారు. తమ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకు నేందుకు ఇరాన్ తీసుకునే చర్యలకు హద్దంటూ ఏమీ ఉండదని ఆయన అన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,
# స్కాలర్షిప్ విడుదల చేయాలి.

-వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేత
-ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** ఆదివారం రోజు ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6500 పైగా పెండింగ్లో స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ లు పెండింగ్ లో ఉన్నాయి అని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేస్తామని చెప్పి గద్దెనెక్కి అధికారంలో కూర్చున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఓడ దాటాక ఓడ మల్లయ్య ఓడదాటినాక బోడి మల్లయ్య అన్న చందంగా ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మేనిఫెస్టోలో చెప్పినటువంటి హామీలను ఆదివారం రోజు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది కావున స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ ఇంతవరకు కూడా నూతన కాంగ్రెస్ ప్రభుత్వం చర్చ పెట్టిన దాఖలాలే లేవు గత కొన్ని రోజుల ముందు డిగ్రీ కళాశాల యజమాన్యాలు కళాశాలలకు బంద్ చేసి ధర్నా నిర్వహిస్తే కొంత విడుదల చేస్తానని హామీ ఇచ్చిన పరిస్థితి ఉంది. ఇంతవరకు దానిని అమలు చేయకపోగా కనీసం ఆ అంశంపై చర్చ కూడా పెట్టలేని పరిస్థితి ఉంది. విద్యార్థులు కళాశాల యజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నేరెత్తనట్టుగా వ్యవహరిస్తున్నారు కావున తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రిబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. లేనియెడల రానున్న రోజుల్లో మంత్రుల క్యాంప్ ఆఫీసులను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు జిల్లా మహేష్ నాయకులు సాయికిరణ్, అరవింద్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గువ్వ రవి కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం వర్టూర్ గ్రామంలో ఆత్మీయుల గువ్వ రవి ముదిరాజ్ భార్య గువ్వ పద్మ పరమపదించారు. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాలర్పించి, ఆమె మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసి , సుదగాని పౌండేషన్ ద్వార 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ . ఈ కార్యక్రమంలో నాయకులు సుదగాని రాందాసు ,శ్రీ కాదూరి శ్రీనివాస్ , కొల్తూరి అశోక్ , గువ్వ ఎల్లయ్య , పల్లె వెంకన్న , గువ్వ మల్లయ్య , పల్లె మధు , గిరిబోయన మచ్చయ్య, గువ్వ వెంకన్న , పల్లె చిన్న మైసయ్య , గువ్వ పరుషరాములు , గువ్వ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు గరికపాటి జానకిరామ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయుత



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు గరికపాటి జానకిరామ్ కి 5000 రూపాయలు 2 సార్లు వాటర్ ట్యాంకర్ ఆర్థిక సాయం చేసిన మల్లెల ఫౌండేషన్ చైర్మన్ మల్లెల శ్రీకాంత్ వారి వెంట ఎండీ జలీల్, కొన్నె మల్లేష్ , బిళ్ళ సుధాకర్, శ్యామల గణేష్ ,వెల్లా నవీన్, బోడ మహేష్, కోరుటూరి ఉపేందర్ , గాదె రేవంత్, జినుకల భారత్ , జూకంటి కృష్ణ చిమ్మి రాజు, రేగు ఉపేందర్, బండారి వెంకటేష్, బండారి ఆంజనేయులు, బోడ సతీష్ ,చిమ్మి మణికంఠ, చిమ్మి అఖిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జననివాసాలలో పాముల రాజ్యం

చీకటి పడిందంటే బయటికి వెళ్లాలంటే భయం



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ నగరంలోని ఏనుమాముల మార్కెట్ రోడ్డు లోని వివేకానంద కాలనీ రోడ్ నెంబర్ -2 కాలనీలో కొన్ని ప్లాట్లలో విపరీతంగా చెట్లు పెరిగి అందులో పెద్ద పెద్ద పాములు తిరుగుతున్నాయి. వాటి వల్ల కాలనీవాసులు పిల్లలు పెద్దలు బయటికి వెళ్లాలంటే ఎటు నుండి పాము వస్తుందో అని భయానికి సెల్ లైట్ల సహాయం తో అటు ఇటు చూసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది మున్సిపల్ అధికారులు స్పందించి ఖాలి గా ఉన్న ప్లాట్ లలోని చెట్లను తొలగించి చదును చేపించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు..

## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన స్థానికగ్రామపంచాయతీ కార్మికుడు పల్లెర్ల యాదయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందదాంతో మృతుడి కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఐటిపాముల రవీంద్ర సౌజన్యంతో5,000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సుధాకర్,పల్లెర్ల రామచంద్రం, పనుమటి కిషన్, పల్లెర్ల గణేష్,పల్లెర్ల మురళి,పల్లెర్ల మచ్చగిరి, పల్లెర్ల సహదేవ్,పల్లెర్ల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎన్నికైన ఆర్ డి ఎఫ్ విద్యార్థులు.



**తరంగాలు/పర్వతగిరి:** స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జె ఎన్ ఎస్ స్టేడియంలో నిర్వహించిన ఆర్చరీ పోటీలలో ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీ నుండి ఎనిమిది మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 8 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏ జనార్ధన్,రాజు, ఆర్చరీ కోచ్ రేణు మండల్ తెలిపారు. ఇండియన్ రౌండ్ విభాగంలో ఏ ప్రసన్న,బి అశ్విత్, సిహెచ్ చరణ్,పి వినయ్,త్రినయని, రికర్విభాగంలో బి.శ్రీకాంత్, సందీప్,అరవింద్ ఎన్నికైనట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు వారిని అభినందించారు.

## లండన్ ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

-సీఎం రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యల ప్రజాపాలన పై ప్రశంసలు కురిపిస్తున్న ప్రవాస భారతీయులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** ప్రవాస భారతీయుల ఆహ్వానం మేరకు లండన్ మీట్ అండ్ గ్రీట్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యతో సమావేశం అయిన తెలంగాణ రాష్ట్ర ప్రవాస భారతీయులు. ప్రవాస భారతీయుల యోగ క్షేమాల గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వం సరిగ్గా నిర్వర్తిస్తుందని, ఓట్ల కోసం కాకుండా భావి తరాలకు ఎలాంటి పాలన ఫలితాలు అందించాలో ముఖ్యంగా మూసి పునరుజ్జీవన కార్యక్రమం , ప్రకృతి పరమైన చెరువులు కుంటలు కాపాడే హైడ్రా కార్యక్రమం పట్ల, పాల సంఘం అధ్యక్షుడిగా ప్రజా క్షేత్రంలో ప్రజలకు అనునిత్యం అందుబాటులో ప్రజాసేవకుడిగా ఆలేరు శాసన సభ్యులుగా గెలుపొంది ప్రభుత్వ విప్ గా ఆలేరు ప్రజల ప్రజా సేవకుడిగా ప్రాంత అభివృద్ధి ప్రధాతగా ప్రశంసలు అందుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య లండన్ పర్యటనలో కూడా ప్రాంత అభివృద్ధికి కావాల్సిన సలహాలు అభిప్రాయాలుపై అక్కడి మన ప్రాంత ప్రవాస భారతీయులతో ముచ్చటించడం ఐలయ్య మీ పాలన దక్షతకు నిదర్శనం. మీరు ఆలేరు శాసనసభ్యులు కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా మా భావన అంటున్న ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెసు పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్.

## స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

-స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలాచారి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** కార్పొరేట్ జ్యువెలరీ షాప్‌ల మూలంగా ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూతనందించాలని,స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని స్వర్ణకార సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం ఏర్పడితే చేతివృత్తులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని భావించి ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన స్వర్ణకారులకు,రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. కార్పొరేట్ తరహాలో నూతన జ్యువెలరీ షోరూంలు విరివిగా ఏర్పడటంతో స్వర్ణకార కుటుంబాలకు పనులు లేక రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న ఐదు మెన్ కమిటీ రిపోర్ట్‌ను యథాతథంగా అమలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరిగా ఇక్కడా స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. జీవో 272 లోపాలను సవరించి. పటిష్టంగా అమలు చేయాలని, స్వర్ణకారులపై పోలీసు వేధింపులను అరికట్టాలని అన్నారు. పుస్తె, మెట్టెలు,ప్రధాన ఉంగరాలు,లక్ష్మీ రూపులు తదితర పనులను స్వర్ణకారులే చేసే విధంగా జ్యువెలరీ షాపుల్లో వాటిని అమ్మకుండా ప్రభుత్వం జీవో తీసుకురావాలని కోరారు. స్వర్ణకార వృత్తి చేస్తూ అకాల మరణం చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, స్వర్ణకారులకు 5,000/వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కూరెళ్ళ తాజామాజీ సర్పంచ్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భాష బోయిన ఉప్పలయ్యకి తన జన్మదినం సందర్భంగా పాల్గొన్న కుటుంబ సభ్యులు, మిత్రులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి 1 క్వింటా బియ్యం పంపిణి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** కొద్ది రోజుల క్రితం మరణించినటువంటి కీశే ఇప్ప ప్రభాకర్ కుటుంబానికి ఆదివారం రోజు దశదినకర్మ సందర్భంగా సహాయార్థంగా మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ కొంతమోహన్ రెడ్డి 1 క్వింటా బియ్యాన్ని సహాయం చేశారు. ఈ బియ్యాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు భూమండ్ల శ్రీనివాస్ ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. వారి కుటుంబాన్ని భూమండ్ల శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వ నుండి వచ్చే పథకాలు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ద్వారా తప్పకుండా సహాయం చేయిస్తానని,కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి యాదగిరి,మాజీ వార్డు సభ్యులు రేగు ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, జంగవెల్లి జాంగిర్,బీరకాయల యాదగిరి,బీరకాయల రాములు,మల్గ శ్రీశైలం, మోటే మల్లేష్,బాల్ద శ్రీశైలం,షేక్ సుభాన్,అద్దమడుగు నాగరాజు,గవ్వల సిద్దులు, మల్గ రమేష్,కొల్లూరి రంజిత్,బాల సిద్ధులు, భూమండ్ల ఉమేష్,రేగు బాలరాజ్, మోటే మల్లేష్ , బీరకాయల నరసింహ, బీరకాయల పోచయ్య, ఎంపల్ల చంద్రారెడ్డి ,గాజరాజు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల న్యాయమైన
## డిమాండ్లను నెరవేర్చాలి

**-ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య**




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన తొలి,మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంజయ్య,యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి 25వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలంతో పాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఉద్యమకారులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పత్రికా సమావేశం ద్వారా వారు ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారుఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఆదివారం జిల్లా, డివిజన్,మండల ,స్థాయిలో పత్రిక సమావేశాలు నిర్వహిస్తున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, జిల్లా సంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, బత్తిని రవీందర్, ఈతాప మల్లేశం,కన్నె కంటి శ్రీనివాసచారి, ఏక్కల దేవి శ్రీనివాస్, కొండూరు సత్తయ్య, ఎదురుగట్ల రాములు, నాగేల్లి రాములు, ఎం.యాదమ్మ, సిహెచ్ అనిత,ఎం పద్మ,పి.కవిత,శోభ పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన
## జమాల్ పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు



**తరంగాలు/పర్వతగిరి:**

ఆదివారం రోజు జమాల్ పురం గ్రామ వాసులు ఎమ్మెల్యే ను కలిసి నుండి వడ్లకొండ ఎస్సీ కాలనీకి పోయే రహదారి మధ్యలో పానేశా వాగు ఉంది దానిపై మినీ బ్రిడ్జి మరియు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు.బతుకమ్మ వేయుట కొరకు మహిళలు ఇబ్బంది పడుతున్నారు కావున చెరువు మెట్లు మంజూరు చేయించగలరని అన్నారు.తమ గ్రామంలో 17 మహిళా సంఘ గ్రూపులు ఉన్నాయి ప్రతి గ్రూపుకు 15 మంది చొప్పున 255 మంది మహిళలు ఉన్నారు.తమ గ్రూపుల అభివృద్ధి నిమిత్తం నిర్వహణ కోసం మహిళ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయించగలరని జమాల్ పురం గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ రాతపూర్వకంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు కి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బండి సదయ్య,పిడుగు లింగయ్య,భైరబోయిన సదయ్య,మెరుగు నవీన్, గోదారి శ్రీనివాస్,గోదారి సంపత్,కారింగుల కిషన్, సింగం రాజు,గోపరాజు సంపత్,భైరబోయిన శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు
## తరుణ్ కుమార్,చెల్లెలి పెళ్లికి హాజరైన నాయకులు



**తరంగాలు/పర్వతగిరి:**

ఆదివారం రోజు తండా గ్రామపంచాయతీ పరిధిలోని శివ తండా కు చెందిన బానోతు రవి కవిత ల కూతురు అయినటువంటి అనూష పెళ్లికి మండల పార్టీ అధ్యక్షుడు అయినటువంటి జాటోత్ శ్రీనివాస్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తరుణ్ కుమార్,చెల్లెలి పెళ్లికి హాజరైన శు భ సందర్భంగా సీనియర్ నాయకులైన గుగులో వీరన్న,లావుడియా భద్రాచలం,భూక్యమిత్తు, లావుడియా సునీల్, రమేష్,ఏనుగళ్ళు మేజర్ జిపి అయినటువంటి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బానోతు రవి,మాజీ ఎంపిటిసి భూక్య భాస్కర్,మాజీ సర్పంచ్,సర్పంచ్ మాజీ భూక్య మోతిలాల్,యూత్ అధ్యక్షులు తిరుపతి,జోలు,గ్రామ పెద్దలు యాకూబ్,బానోత్ స్వామి,వివిధ జిపి ల నుంచి పాల్గొన్నారు.

# మూసి ప్రాంత రైతుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అడ్డగూడూర్ మండలం మానాయకుంట గ్రామంలో నిర్వహించిన తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి మూసి రైతుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరయ్యారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు మంచి చేయాలి మురికి కూపంలో బతుకుతున్నటువంటి ప్రజలకు దారి చూపాలి అన్న ఆలోచనతోటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టత్మాకంగా తీసుకున్నటువంటి కార్యక్రమం మూసి ప్రక్షాళన. పేద ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోకుండా ప్రతిపక్ష పార్టీలు కేవలం ప్రభుత్వాన్ని బదునామ్ చేయడం లక్ష్యంగా మాట్లాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తుండే విధంగా ఒక ఆధునిక సిటీగా హైదరాబాద్ ని తీర్చి దిద్దుతుంటే దరిద్రపు ఆలోచనతో విష ప్రచారం చేస్తున్నారు. కమిషన్ లు తినే అలవాటు మీది, మాకు లేదు కమిషన్ లకు అలవాటు పడ్డ మీకు నిద్ర పడుతలేదు. అవసరం అయితే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. మంచి పని చేసేపుడు మంచి మాట్లాడాలి కాని చిల్లర మాటలు చిల్లర చేష్టలు చేయకండి. హైదరాబాద్ కి బెంగళూరు చెన్నై నగరాల పరిస్థితి రావద్దు అని సీఎం రేవంత్ రెడ్డి ముందు చూపుతో చేస్తుంటే సోషల్ మీడియాలో చిల్లర ప్రచారం చేస్తున్నారు. చేస్తే ప్రజలు నమ్మరు.మూసి నది మీద ఎంతో మంది ప్రజలు, రైతులు ఆధారపడి ఉన్నారు. కాని ఆ కాలుష్యం వల్ల పండించే పంట అమ్ముకునే పరిస్థితి లేదు. సమస్యలు పరిష్కారం దిశగా ముఖ్యమంత్రి ముందుకు వెళు తున్నారు. పదేండ్లలో వాళ్ళు చేయలేనిది మేము చేస్తున్నాం కాబట్టి వాళ్ళు ఓర్వలేక పోతున్నారు. ప్రపంచంతో పోటీ పడే నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దుతాం. ఇది సుందరీకరణ కోసం కాదు. ఇది మూసీ పునరుజ్జీవనం కోసం. మూసీ మురికి నుంచి ప్రజలను కాపాడాలనేదే ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నం. మూసి ప్రక్షాళన చేసి గోదావరి నీళ్ల తెచ్చి మూసినీ సస్య శ్యామలం చేస్తాం. హైదరాబాద్ మురికి, కంపెనీ వ్యర్థలాతో మూసి కలుషితం అవుతుంది. దీని వల్ల తరతరాలు ఇబ్బంది ఎదురుకుంటారు. ఫామ్ హౌస్ లో పండుకొని కాళేశ్వరం కట్టిండు కెసిఆర్. హైదరాబాద్ నగరాన్ని ఇస్తాంబుల్,న్యూయార్క్ లండన్ చేస్తా అన్నాడు ఇంట్ల పండుకుంటే అయితదా. బీజేపీ నాయకులు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ మాట్లాడుతారు ప్రధాని మోడీ సభర్మతి నదిని ప్రక్షాళన చేస్తే మంచిది.రేవంత్ రెడ్డి మూసినీ ప్రక్షాళన చేస్తే అడ్డుపాడుతురు. ప్రజల సంక్షేమం మీకు పట్టవు. రైతులను కాపాడడం కోసం దీపావళి తర్వాత నకిరేకల్ లో చివరగా ఇబ్రహీంపట్నంలో లక్ష మందితో సభలు పెడుతాం. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారం నమ్మకండి ప్రజలారా. ఇటువంటి దుర్భరమైన పరిస్థితిలో ఉన్న మూసీ నదిని ప్రక్షాళన చేసి నాటి పరిస్థితి తెచ్చుకుందాం. భావితరాలకు రక్షణగా ఉందాం. కాపాడుకుందాం. కాబట్టి మీ రైతులందరికీ విన్నపం చేస్తున్న మూసి ప్రక్షాళన చేయాలంటే మీ సపోర్ట్ అవుసరం ఉంది. పరివాహక రైతులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి మూసి నది ప్రక్షాళనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాసోజు శంకరమ్మ, సీనియర్ నాయకులు జ్ఞాన సుందర్, మండల పార్టీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య, శాలి గౌరారం అధ్యక్షులు సమరం రెడ్డి, మోత్కూర్ మండలం పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, అడ్వకేట్ యుగంధర్, ముఖ్య నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పద్మ, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎఐకెఎంఎస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక




**తరంగాలు ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం జన్నెమల్లేశ్, వస్పరి బాలమల్లేష్ ,కొత్తపేట చంద్రయ్యల అధ్యక్ష వర్గంగా జరిగింది. ఈ సమావేశానికి ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోమటిరెడ్డి అనంతరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు దేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు రైతులు ఉత్పత్తి చేసిన పంటకు గిట్టుబాటు ధర రాక,ఉత్పాదక ఖర్చులు విపరీతంగా పెరిగి, అప్పుల పాలై దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు గురవుతున్నారని, ఈ పరిస్థితులు పాలకులు అవలంబిస్తున్న విధానాల ఫలితంగానే వస్తుందని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. కౌలురైతుల పరిస్థితులు ప్రకృతి వైపరీత్యాల వల్ల పాలకులు సరైన చట్టబద్రత కల్పించ లేకపోవడం వల్ల,అటు కౌలు చెల్లించలేక,ఇటు శ్రమ ఫలితం రాక,రోజురోజుకు అప్పుల పాలవుతున్నారని పేర్కొన్నారు.వ్యవసాయ రంగంలో పనిచేసే కూలీల పరిస్థితి దారుణంగా మారిందని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన కార్పొరేట్ వ్యవసాయ రంగంగా మార్చే కుట్ర చేస్తుందని చెప్పారు.ఈ ప్రయత్నాలకు వ్యతిరేకంగా రైతు కూలీలు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ జనరల్ బాడీ సమావేశంలో పంగ రవి డబ్ల్యూ టిఓ నుండి భారత్ వైదొలగాలని, రైతులకు సంబంధించిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీని ఏ షరతులు లేకుండా అమలు చేయాలని తీర్మానాలు ప్రవేశపెట్టగా జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం జిల్లా కార్యవర్గం ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షుడిగా జన్నె మల్లేష్, కార్యదర్శిగా వస్పరి బాల మల్లేష్, కోశాధికారిగా కొత్తపేట చంద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా బొడ్డు అబ్బయ్య,కడకంచి రాజయ్య,రవి



తదితరులను ఎన్నుకున్నారు. సమావేశంలో ఫంగ సరిత,పంగ నాగరాజు,అంగడి కరుణాకర్, బూడిద శ్రవణ్,తుంగ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుదాం

**-ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గజ్జల రామ్ కిషన్**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశ ఎన్నికలను జిల్లా అధ్యక్షులు సల్లూరి రఘు అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ పాల్గొని వారు మాట్లాడుతూ ఉద్యోగులుగా తమ కర్తవ్యాన్ని ,బాధ్యతను నెరవేరుస్తూ,ఉద్యోగుల సమస్యల పరిష్కారంతోపాటు, ఉద్యోగుల సంక్షేమానికి టీఎన్జీవ సంఘం ముందుంటుందని,సంఘ శ్రేయస్సు కోసం సంఘాన్ని బలోపేతను చేయాలని వారు అన్నారు. కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ టిఎన్జీవో సంఘం ఒక మహా వృక్షం లాంటిదని అందులో అనేక శాఖల ఫోరంలో పనిచేస్తున్నాయని ఉద్యోగుల హక్కుల కోసం పోరాడే ఏకైక సంఘం టిఎన్జీవో సంఘమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, ములుగు జిల్లా అధ్యక్షులు పోలరాజు,జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు లావుడ్యా హేమా నాయక్,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులు శరత్,గణేష్,రజిత,ఫోరం జిల్లా కార్యదర్శి కల్లపు సదానందం, పంచాయతీ కార్యదర్శుల నాయకులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు గుగులోతు యాకూబ్ నాయక్,కార్యదర్శి దయ్యాల సదానందం,సహాధ్యక్షులు పోలు రాజేంద్ర ప్రసాద్,ఉపాధ్యక్షులు సాధనపల్లి ధర్మేందర్,పి కళ్యాణి,ఎస్ కే హుస్సేన్,కోశాధికారి ఆకుల పృథ్వి రాజ్,సహాయ కార్యదర్శులు నీలం వీరేష్,భూక్య సుమన్ ఆర్గనైజింగ్ కార్యదర్శిలు సోనాబియినా కిరణ్,పెంచాల విజేందర్,ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**




యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్రవ్యాప్తంగా ప్రెస్ మీట్ లు పెట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు గంధ మల్ల బాలయ్య అధ్యక్షతన ఆదివారం పత్రికా సమావేశం నిర్వహించారు. తెలంగాణాలో తొలిదశ,మలిదశ రాష్ట్ర సాధన పోరాటాలలో వందలాది మంది ఉద్యమకారుల బలిదానాలు చేసుకున్నారు. అమరులు నీళ్లు, నిధులు, నియామకాలే ఎజెండాగా పోరాడుతూ తొలిదశలో పోలీసుల తూటాలకు బలి అయితే,మలిదశలో స్వీయ బలిదానాలు చేసుకొని తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గాన్ని సుగమం చేసి,సాధించి అమరులైనారు. సకలజనుల సమ్మెలు,విద్యార్థి , రైతు,మహిళల పోరాటాలు, అన్ని ప్రజా సంఘాల ఉద్యమం వెరసి తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటు.రాష్ట్రాన్ని సాధించుకున్న సంబరాలు కొద్ది రోజులలోనే ఆవిరై, కలలు కల్లలుగా మిగిలాయి.గత ప్రభుత్వం కనీసం ఉద్యమకారుల జీవితాల గురించి ఆలోచన కూడా చేయకుండా, వందలాదిమంది అమరులను కూడా గుర్తించ నిరాకరించి అవమానించిన పరిస్థితిని చూసాం.గత ఆరు సంవత్సరాలకు పైగా ఉద్యమకారుల హక్కులను సాధించుకోవడానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోరాడుతూనే ఉంది.గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించ నిరాకరించింది. అయినా పట్టుదలతో డాక్టర్ చీమ శ్రీనివాస్ చైర్మన్ గా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఎక్కడ తగ్గకుండా, తడబడకుండా, భయపడకుండా ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడుతూనే ఉంది. పోరాటంలో ముందు నడిచిన పేదలు,పేద కళాకారుల తెలంగాణ సమాజం ముందు సజీవంగా ఉంచింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఉద్యమకారుల ఆరు హామీలలో ఒక హామీనీ పెట్టే విధంగా ఉద్యమకారుల ఫోరం చేస్తున్న కృషితో సాధించుకున్నాము. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు మరికొన్ని వినతులను అమలు చేయాలని ప్రభుత్వం ముందు ఉంచుతున్నాం.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటానికి వెంటనే ఒక కమిటీ ఏర్పాటు చేసి గుర్తించి,గుర్తింపు కార్డులు ఇవ్వాలి, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి,ఇందిరమ్మ ఇళ్లలో ఉద్యమకారులకి, ఉద్యమ కళాకారులకి 10% కేటాయించాలి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. కళాకారులకి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, ప్రభుత్వం ఆమోదించి అమలు చేయాలని,ఉద్యమ కాలంలో నష్టపోయిన ఉద్యమకారులను ఆదుకోవాలని, పత్రికా సమావేశం ద్వారా ప్రభుత్వానికి, ప్రధానంగా ముఖ్యమంత్రి మా ఉద్యమకారులని ఆదు కోవాలని కోరుచున్నాను.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ చంద్ర బాను నాయక్,జిల్లా కార్యదర్శి కదిరేణి స్వామి,భువనగిరి నియోజకవర్గం కార్యదర్శి సురుపంగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గారే జయరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పర్వతగిరి మీడియా ప్రతినిధులు

**తరంగాలు/పర్వతగిరి:**



నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి(ఎన్ హెచ్ ఆర్ సి) గ్రేటర్ వరంగల్ అధికార ప్రతినిధి గారే జయరాజ్ సోదరుడు గారే కమలాకర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆదివారం రోజు పెరికవేడు గ్రామంలో వారి కుటుంబ సభ్యులను కలిసి పరమార్శించడం జరిగింది. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు ఎం.నాగరాజు,ఎండి రఫీ,బి.ప్రవీణ్,ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**



హన్మకొండ కనకదుర్గ కాలనీ లో శాసనసభ్యులు కడియం శ్రీహరి నివాసం నందు స్టేషన్ ఘన్పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మర్యాదపూర్వకంగా కలిసి జఫర్గడ్ మండల కేంద్రంలో ఉన్న పెద్ద చర్చి అభివృద్ధి కోసం చర్చించడం జరిగింది. అలాగే చర్చికి ఎమ్మెల్యే నిధులనుంది గ్రాంట్ విడుదల చేయాలని కోరగా శాసనసభ్యులు శ్రీహరి సానుకూలంగా సందర్శించి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే వివిధ అభివృద్ధి పనుల కోసం కూడా చర్చించడం జరిగింది.వారితో పాటు పాస్టర్ క్రిస్టఫర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అజిత్ కుమార్ కు గ్రామస్తుల సన్మానం



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ 2024లో జనగామ జిల్లా జఫర్గడ్ మండలం సాగరం గ్రామానికి చెందిన తాటికాయల యాకయ్య నిర్మల కుమారుడు అయిన తాటికాయల సుజిత్ కుమార్ బయాలజికల్ సైన్స్ విభాగంలో జిల్లాలో 13వ ర్యాంకు సాధించి ఉద్యోగం సాధించడం జరిగింది కష్టపడి చదివితే జీవితంలో ఎవరైనా ఉన్నత శిఖరాలకు అధిరోహించమని ఒక పేద కుటుంబం నుంచి తన అమ్మానాన్న యొక్క కష్టానికి ఫలితం తీసుకువచ్చిన సుజిత్ కి అలాగే తన వ్యక్తిగత జీవితం లో ఎన్ని సమస్యలు ఉన్నా ఆర్థికంగా మానసికంగా వున్నా తను పడ్డ కష్టం తనకు ఉన్న సమస్యలు అన్నిటినీ అతిగామించి ఈరోజు ఒక గవర్నమెంట్ ఉద్యోగం సాధించడం అంటే అది ఎంత పెద్ద విషయం ప్రతి ఒక్కరు ఆలోచించండి ఏ ఉద్యోగమైన జీతాన్ని ఇస్తుంది కానీ గురువు ఉద్యోగం జీవితాన్ని ఇస్తుంది అంతే కాకుండా జీవితాలను మార్చే ఉద్యోగం నిరంతరం తెలియని విషయాలు తెలియపరిచే ఉద్యోగం అందుకే గర్వంగా చెప్తున్నాను టీచర్ ఉద్యోగం అనేది చాలా గర్వకారణమైన ఉద్యోగం అందుకు చదువు ఒక్కటే మనిషి యొక్క జీవన విధానాన్ని మారుస్తుంది అందుకు నేను అభినందనలు తెలియజేస్తున్నాను మన గ్రామ నుంచి ఎన్నికైనందుకు చాలా గర్వపడుతున్నాము ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొజ్జు బిక్షపతి అంబేద్కర్ యూత్ అధ్యక్షులు తాటికాయల అశోక్ మరియు బొజ్జు అరుణ్ కుమారు బోజ్జు శోభన్ బాబు గబ్బేట విష్ణువర్ధన్ తాటికాయల సురేందర్ మరియు ఎస్సీ కాలనీ యూత్ నాయకులు మరియు గ్రామ పెద్దలు మచ్చ రాములు డీలర్ వెంకటయ్య భాషాపాక భాస్కర్ మొగిలి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమ అరెస్టులు....

**తరంగాలు/ పరకాల**




ఆదివారం రోజున రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియం బర్స్మెంట్స్ విడుదలకై ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీసులో ముట్టడిలో భాగంగా ఈక్రమంలో పరకాల పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులను అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేసిన పోలీసులు అరెస్టులో భాగంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిష్, సిద్దార్థ, శేఖర్, అభినయ్, భారత్, అరవింద్, గణేష్, అక్షయ్, అభిలాష్, ఆనంద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఖాళీగా ఉన్నా పోస్టులన్నీ పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి

**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**



రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వందలాది మండల విద్యాధికారి ఉపవిద్యాధికారి ప్రభుత్వ బీఎడ్ కళాశాలల అధ్యాపకుల, డైట్ లెక్చరర్ల పోస్టులు 23 జిల్లాల జిల్లా విద్యాధికారి జూనియర్ కాలేజి లెక్చరర్ల పోస్టులు వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.మండలంలోని తిమ్మంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి ఎస్ యూ టి యఫ్ మండల మహాసభ జిల్లా కార్యదర్శి కందుల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుజరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన రంజిత్ కుమార్ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో స్తబ్దత నెలకొందని వందలాది పర్యవేక్షణ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండడంతో ఉన్నత విద్యాసంస్థలు నిర్వీర్యం అయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తోందని ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలవుతుందని ఆశపడ్డామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల రక్షణ,విద్యారంగ పరిరక్షణ కోసం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అవిరళ కృషి చేస్తోందని అన్నారు.వచ్చే ఏడాది మార్చిలో జరుగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఈ పర్యాయం కూడా సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బలపరుస్తూ పోటీలో నిలిపిందన్నారు.గత ఆరు సంవత్సరాల పదవీ కాలంలో నర్సిరెడ్డి ప్రభుత్వ విద్యా రంగ సంక్షేమానికి ప్రభుత్వాలకు అనేక సూచనలు చేశారన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న నూతన విద్యా విధానం కాషాయీకరణకు దారి తీస్తోందని దీన్ని టీఎస్ యూటీఎఫ్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా వచ్చే విద్యా సంవత్సరం నుంచి 5o3o3o4 ప్యాటర్న్ లో అనేక మార్పులు రాబోతున్నాయని వీటిని సరైన రీతిలో అమలు చేయడంలో నర్సిరెడ్డి కీలక భూమిక పోషించగలరన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ తొమ్మిదిన్నరేండ్ల ఆర్థిక అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ఉద్యోగులు ఉపాధ్యాయులుప్రజలు ఎన్నో ఆశలతో కొత్త ప్రభుత్వాన్ని స్వాగతించారని,అయితే ఆశలు నిరాశ అయ్యే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పాఠశాలల విద్యార్థుల పరంగా ఎ ఎ ఎ పీసీ కమిటీల ద్వారా టాయిలెట్ల నిర్మాణం. తరగతి గదుల విద్యుద్దీకరణ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం సర్వీస్ పర్సన్ నియామకాలు ఉపాధ్యాయుల పదోన్నతులు నియామకాలు చేపట్టి స్కూళ్లను బలోపేతం చేయడంలో ప్రభుత్వం కొంత మెరుగ్గా ఉందని అయితే ఈ పరిణామాలు సత్ఫలితాలు సాధించడంలో.ప్రభుత్వ పాఠశాలల సంక్షేమం కోసం తనదైన శైలిలో ఖమ్మం-వరంగల్-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విశేష కృషి చేసి అనేక ఫలితాలు సాధించారన్నారు. ఇదే క్రమంలో గత డిసెంబర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వ విద్యారంగ సంక్షేమ కోసం ఈ ప్రభుత్వానికి నర్సిరెడ్డి ఇచ్చిన సూచనల మేరకు ఈ విద్యా సంవత్సరం జూన్ నుండి ఎంతో వేగంగా అనేక మార్పులు జరిగాయని అన్నారు. జూన్ నెలలో మల్టీ జోన్ 2లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు స్కూల్ అసిస్టెంట్ బదిలీలు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలు డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయుల నియామకాలు ఇవన్నీ నర్సిరెడ్డి కృషి వల్ల త్వరితగతిన జరిగాయని అన్నారు.సామాజిక న్యాయం కోసం విద్యార్థుల వికాసం కోసం నర్సిరెడ్డిని గెలిపించుకోవడం ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. సమావేశంలో జిల్లా కోశాధికారి తాదూరి సుధాకర్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి టి శ్రీనాథ్ కోరుకొప్పుల రాజు భూక్యా వంశీకృష్ణ భానుప్రకాశ్ వంగ నాగరాజు బాలమురళీకృష్ణ అయిత కృష్ణ మోహన్ పిట్టల మహేందర్ నల్ల స్రవంతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కోశాధికారి తాదూరి సుధాకర్ ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి మండల శాఖ ఎన్నికలు నిర్వహించారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను దిగువ పేర్కొన్న కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడుగా భూక్యా వంశీకృష్ణజెడ్పీ హెచ్ ఎస్, హిమ్మత్ నగర్ఉపాధ్యక్షుడుగా భూక్యా బాలోజీ పిఎస్, తిడుగుఉపాధ్యక్షురాలిగా ఆర్. ఉదయశ్రీ జెడ్పీ హెచ్ ఎస్, తిమ్మంపేట ప్రధాన కార్యదర్శిగా భానుప్రకాశ్ పీఎస్, మగ్దుం తండా కోశాధికారిగా వంగ నాగరాజు పీఎస్,గువ్వల గూడెం ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా అయిత కృష్ణమోహన్ కిరణ్జెడ్పీ హెచ్ ఎస్ ,తిమ్మంపేట ఎన్నికయ్యారు. చివరగాఎన్నికైన కార్యవర్గంతో మంగు జయప్రకాశ్ ప్రమాణ స్వీకారం చేయించారు.

## అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**



ఇనుగుర్తి మండల కేంద్రం లోని నాళ్ళం సాత్విక(19) ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా ఆ విషయం తెలుసుకున్న 2021-22 పదవ తరగతి బాల్య మిత్రులు సాత్విక చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించి సాత్విక తల్లితండ్రులు మునిత,సంపత్ మరియు కుటుంబాన్ని పరామర్శించారు.ఆ బాల్య మిత్రులు తన వంతు సహాయంగా 10 వేల రూపాయలు,50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, లిఖిత, జోష్న, నాని,మహేష్, మణికంఠ, వెంకటేష్, భువన్, శేషు, అరవింద్, గౌతమ్,రాకేష్, సంతు,ప్రవీణ్, ముఖేష్, రామకృష్ణ, హరికృష్ణ, శివమణి,రోహిత్, కార్తీక్, సాయికుమార్,ఉదయ్, శ్రీధర్, రాకేష్,అరుణ్, బన్నీ, పవన్, పావని, గాయత్రి, లయశ్రీ, నరేష్, రాజు, శృతి,మంజుశ్రీ,సింధు,శ్రావిక సత్రుూత్, సతీష్, రంజిత్, పావని, సురేష్,స్వాతి లు పాల్గొన్నారు

# ఒకటే రాష్ట్రం ఒకటే పోలీస్ విధానం ను అమలు చేయాలి

**-సస్పెన్షన్ ఆర్డర్స్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలి**

**-పోలీసులు కూడా మనుషులే వారికి కూడా కుటుంబాలుంటాయి**

**-న్యాయపరమైన డిమాండ్ లను ప్రజాప్రభుత్వం నెరవేర్చాలి**

**-నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్**



తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:
క్రమశిక్షణ. వృత్తి నిబద్ధత కు మారు పేరుగా నిలుస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పిస్తూ ఆదర్శప్రాయం గా నిలిచే పోలీస్ వ్యవస్థ లో పోలీసుల హక్కులను కాపాడవలసిన భాద్యతను ప్రస్తుత ప్రజాప్రభుత్వం తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు.ఆదివారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా ప్రత్యేక పోలీస్ బెటాలియన్ లకు చెందిన పోలీసుల కుటుంబ సభ్యులు వారి న్యాయమైన డిమాండ్ లను పరిశీలించాలని పిల్లా పాపాలతో నిరసనలు తెలపడం విచారకరమని అన్నారు. అంతేకాకుండా కొందరు పోలీస్ ఉన్నతాధికారులు క్రింది స్థాయి సిబ్బందిని వారి చెప్పుచేతల్లో పనిచేయించుకోవడానికి వారిని వారి కుటుంబాలకు దూరం చేసే విధంగా డ్యూటీలు వేస్తున్నారని పోలీస్ కుటుంబసభ్యులు చెప్పడం ఆందోళనకరమైన విషయం గా పరిగణించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు నిబంధనలకు లోబడి వారి సంక్షేమానికి కృషిచేసేవిధంగా ముఖ్యమంత్రి తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ తక్షణమే పొరుగు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న వన్ స్టేట్ వన్ పోలీసింగ్ సిస్టమ్ ను అమలుచేయడానికి విశ్రాంత పోలీస్ ఉన్నతాధికారులతో మరియు న్యాయ నిపుణులతో అధ్యయనం చేపించి సమస్యను రాజకీయాలకు అతీతంగా పరిష్కారం చూపేవిధంగా ప్రజాప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నారు. తక్షణమే వివిధ బెటాలియన్ లో విధులు నిర్వహిస్తూ న్యాయపరమైన వారి హక్కులకోసం ప్రశ్నిస్తున్న పోలీసులపై తక్షణమే సస్పెన్షన్ ఉత్తర్వులను వెనక్కు తీసుకుని రాష్ట్రంలో శాంతిభద్రతల ను సాధారణ పరిస్థితి కి తీసుకురావాలని ప్రజాప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నల్లగంతుల వెంకటేశ్వర్లు**



తరంగాలు /వేములపల్లి:
ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నల్లగంతుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ అప్పల మధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నల్లగంతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించిన విదంగా ఉద్యమకారులను ఆదుకొని,250 గజాల ఇంటి స్థలం, 25 వేల రూపాయల పెన్షన్, ఉచిత బస్సు, ట్రైన్ సదుపాయాలు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తండు నాగేష్, జిల్లా కమిటీ సభ్యులు, బొడ్డు పల్లి రామకృష్ణ,లవి శెట్టి రవి, వల్కి వెంకన్న,ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థులు



తరంగాలు/రఘునాథపల్లి:
రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణపురం గ్రామానికి చెందిన తిప్పారపు భాస్కర్ మృతిచెందగా అతని కుటుంబానికి తనతో చదువుకున్న పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు.అందులో భాగంగా ఆదివారం 2000- 21 జెడ్పీఎస్ఎస్ నిడిగొండ బ్యాచ్ కి చెందిన తిప్పారపు భాస్కర్ మరణించడం జరిగింది. వారికి ఆర్థిక సాయంగా క్లాస్ మెంట్స్ 23 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిర్రు నగేష్, గ్యార నాగరాజు,గడ్డం సుజాత,గర్వందుల వేణు, మల్కాపురం కుమార్, గాజులపాటి వీరోజి,మోహన్ జి,బిర్రు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ఇంకెవరైనా ఆర్థిక సాయం చేయదలచుకుంటే బిర్రు నగేష్ 7995943401 కు సెండ్ చేయగలరని తెలిపారు.

## తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని వీరేష్




హైదరాబాద్ తరంగాలు
తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని వీరేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు.ఆదివారం హైదరాబాద్ లో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు సంబంధించిన సభ్యులు పాల్గొన్న సందర్భంగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జగన్మోహన్ ఆధ్వర్యంలో ఇండియన్ ఒలింపిక్ సంఘం ఎకెఎఫ్ఐ సభ్యులు అబ్జర్వర్ లుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గా మహేందర్ రెడ్డి,కోశాధికారి గా రవి ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన కాసాని వీరేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ... తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ క్రీడ అయినటువంటి కబడ్డీకి తను సేవ చేసే అదృష్టాన్ని కల్పించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

## క్రీడాకారులకు లయన్స్ క్లబ్ చేయూత



తరంగాలు /రఘునాథపల్లి:
స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వారు క్రీడలు,క్రీడాకారుల పట్ల వారి చేయూత ను మరోమారు చాటుకున్నారు.లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మర్కాల యాదిరెడ్డి స్వతహాగా క్రీడాకారులు, క్రీడలు క్రీడాకారులకు ఎప్పటికప్పుడు ప్రోత్సాహం ఇస్తూ తన ప్రత్యేకతను చాటుకున్నారు.పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి పోటీల కు ఎంపిక కాబడిన ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్ 17 వాలీబాల్ బాలురు మరియు బాలికల జట్లకు క్లబ్ ఆధ్వర్యంలో జెర్సీ లను ప్రత్యేకంగా రూపొందించి అందజేయడం జరిగింది.క్లబ్ అధ్యక్షుడు లయన్ కందుల అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి క్రీడాకారులకు జెర్సీ లను అందచేసారు.అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా పేరు,ప్రఖ్యాతులు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అడ్మినిస్ట్రేటర్ కటంగూరి రాంగోపాల్ రెడ్డి,పూర్వ జోన్ చైర్మన్ గంధ్ర శ్రీకాంత్,పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి సారంగపాణి,వాలీబాల్ జిల్లా బాధ్యులు బాబు,వెంకన్న, కోచ్ జీవన్,రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ఆత్మీయ అభినందన సభ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే




తరంగాలు/ పరకాల
భాషా పండితులకు పదోన్నతులు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం నకు కృతజ్ఞత తెలుపుతూ ఏర్పాటుచేసిన అభినందన సభకు బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ హంటర్ రోడ్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ వరంగల్ జిల్లా శాఖ ఆత్మీయ అభినందన సభ మరియు పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయులకు, భాషా పండితులకు నూతనంగా ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.గత 25 సంవత్సరాలుగా అపరిశృతంగా ఉన్న పండితుల సమస్యలను పరిష్కరించినందుకు గాను సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎన్నో ఏళ్లుగా పదోన్నతులకు నోచుకోని భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వడం, కొత్తగా డిఎస్సీ ని నిర్వహించి ఉపాధ్యాయలను నియమించడం ద్వారా ఉపాధ్యాయుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే ఎన్నో ఏళ్లుగా సమాన పనికి సమాన వేతనం రాక అనేక అవస్థలు పొందిన భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ భాషలుగా ప్రమోషన్లు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. గత కొద్ది సంవత్సర కాలంగా పరిష్కారం గాని భాషా పండితుల ప్రమోషన్లను మన ప్రభుత్వంలో పరిష్కారం పొందడం సంతోషకరం అన్నారు. ఈ సంఘం స్థాపించబడి నేటికీ 97 సంవత్సరాలు పూర్తి చేసుకుందని మరో మూడు సంవత్సరాలలో శతవసంతోత్సవాలు జరుపుకోబోతున్న మహోన్నత సంఘం అన్నారు. భాషోపాధ్యాయులు అందరూ సంఘ పరవృష్టికి సహకరించాలన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ చిట్టెడ్డి వెంకట్రాంరెడ్డి



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు జంగారెడ్డి పల్లి,అప్పారెడ్డిపల్లి, గంగాపురం,గుర్నాథ్ పల్లి,వెంకటాపురం, ముద్దాపురం, గోపరాజు పల్లి, చిత్తాపురం,మొగిలి పాక,గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన,పి,ఏ, సి,ఎస్ చైర్మన్ చిట్టేడ్డి వెంకట్రాంరెడ్డి మాజీ ఎంపీపీ చిట్టేడ్డి జనార్దన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారునరసింహారెడ్డి తుమ్మల శ్రీనివాస్ సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాజీ సర్పంచ్ జిలకల దానయ్య, ఆరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య,మాజీ ఎంపీటీసీ బైకానీ ముత్యాలు,కాంగ్రెస్ నాయకులు బండి రవికుమార్,అరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాలశంకర్,అరూరు మచ్చ కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్,ఆవుల బిక్షపతి మాజీ ప్రైమరీ స్కూల్ చైర్మన్ ఆవుల అంజయ్య,పిట్టల సుధాకర్,బై కానీ మల్లేశం జింకల స్వామి,సింగనమైన కృష్ణ,సి,ఈ,ఓ, కృష్ణ,వెలిమినేటి వెంకటేశం, నరసింహ,మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల సాధనే టీయుడబ్ల్యూజే (ఐజేయు)లక్ష్యం

**-జిల్లా కమిటీ సభ్యులు రాసమల్ల రాజు**



తరంగాలు/జనగామ:
జర్నలిస్టుల హక్కుల సాధనలో టీయూడ బ్ల్యూజే (ఐజేయు) ముందుండి పోరాడుతుందని జర్నలిస్టుల సంక్షేమం,ఇండ్ల స్థలాలు కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని టియుడబ్ల్యూజే (ఐజేయు) జనగామ జిల్లా కమిటీ సభ్యులు రాసమల్ల రాజు అన్నారు.రఘునాథపల్లి మండల కేంద్రంలో జర్నలిస్టులకు సంక్షేమ,ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తులను చేసుకునే ప్రక్రి య ప్రారంభం కాగా ఆదివారం రాసమల్ల రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం,హక్కుల సాధనలో టియుడబ్ల్యూజే ఐజేయు నిరంతరం కృషిచేస్తుందని చెప్పారు.గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్లు, ఆర్టీసీబస్సులో ఉచిత ప్రయాణం,తదితర సౌకర్యాలు టీయూడబ్ల్యూజే(ఐజేయు కృషితోనే సాధ్య మైనట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం పట్ల సానుకూలతగా ఉందని, ఈమేరకు త్వరలో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఆసమ్మేళనంలో జర్నలిస్టులకు ఇండ్లు,ఇళ్లస్థలాలు కేటాయిం చడానికి, సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు.ఇందుకోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్రఅధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందని చెప్పారు.సీఎంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించడానికి ముందుగా మండల,పట్టణాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఇండ్లస్థలాలు,సంక్షేమ కార్యక్రమాల అమలుకోసం దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

# కాట్రపల్లిలో శ్రీ సాయి బాలాజీ గ్రానైట్ క్వారీలో బాంబుల మోత

**-బిక్కు బిక్కుమంటు భయాందోళనలో గ్రామస్తులు**
**-బీటలువారుతున్న ఇండ్లు,కట్టడాలు**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శ్రీ సాయి బాలాజీ గ్రానైట్ క్వారీ నుండి బాంబుల మొతతో దద్దరిల్లుతుంది.. అధిక మోతాదులో పేలుడు పదార్థాలు వాడుతున్నారు..ఇష్టానుసారంగా బాంబ్ బ్లాస్టింగ్ చేస్తున్నారు. గ్రామస్తులు భయాందోళనకు గురివుతున్నారు..కాట్రపల్లి గ్రామనికి కూతవేటు దూరంలో ఉన్న శ్రీ సాయి బాలాజీ గ్రానైట్ క్వారీలో బాంబుల మోత మోగుతుంది.క్వారీ నిర్వకులు పెద్ద పెద్ద బండరాలను, వారి గుట్టలను తొలగించే క్రమంలో భారీగా బాంబ్ బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బ్లాస్టింగ్ సమయంలో భారీ శబ్దాలకు ఇల్లు దద్దరిల్లడంతో పాటు గోడలు బీటలు వాడుతున్నాయి.. ఇల్లు పెచ్చులు ఊడుతూ రాళ్లు ఎగిసిపడుతూన్నాయి. దుమ్ము ధూళి వెదజల్లుతూ పర్యావరణం దెబ్బతీసే అవకాశం ఉన్నందున గ్రామంలో ఉన్న క్వారీ నుండి భారీ విస్ఫోటనం చేస్తున్నారు..సర్టిఫికెట్ కలిగిన బ్లాస్టర్ లేకుండా బ్లాస్టింగ్ నిర్వహించడం వల్ల అధిక పేలుళ్లు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి..మైనింగ్ శాఖ ఇచ్చిన అనుమతుల లీజులను మించిన విస్తీర్ణం తో పాటు కబ్జా చేసిన ప్రభుత్వ భూమిలో తవ్వకాలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి గ్రామస్తులకు రైతులకు జరుగుతున్న ఇబ్బందులను తొలగించి వారి అక్రమ పేలుళ్లను నిలువరించి పర్యావరణాన్ని పరిరక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తాటి చెట్టుపై నుండి జారిపడిన గీత కార్మికుడికి గాయాలు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన కల్లెపు మహేష్ తండ్రి చిన్న రాములు వృత్తిలో భాగంగా కల్లు తియుటకు ఆదివారం ఉదయం వెళ్లగా ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడడం జరిగినది, ప్రమాదం తెలిసిన వెంటనే తీవ్రంగా గాయపడిన మహేష్ ను తోటి వారు రామన్నపేట హాస్పటల్ కు తరలించారు,డాక్టరు పరిశీలించి హాస్పటల్లో జాయిన్ చేసుకోవడం జరిగింది.ప్రమాద విషయం తెలిసి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షుడు భావండ్లపల్లి బాలరాజు మహేష్ను పరామర్శించి ప్రభుత్వం తక్షణమే ఎక్స్గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల అధ్యక్ష కార్యదర్శులు పులి బిక్షం ఎర్ర రవీందర్ మండల కమిటీ సభ్యులు పబ్బతిఆంజనేయులు రాగిరి బాలకృష్ణ బావుండ్లపల్లి సత్యం వారి వెంట ఉన్నారు.

# చిన్నారి మోక్ష ని ఆశీర్వదించిన

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :**
చేన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పింగిలి రాంరెడ్డి మనుమరాలు,యువజన కాంగ్రెస్ నాయకులు పింగిలి అశోక్ రెడ్డి-సరిత దంపతుల కుమార్తె మోక్ష నూతన వస్త్ర ఫలలంకరణ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారి ని ఆశీర్వదించారు. వీరి వెంట పీసీసి సభ్యులు రంజిత్ రెడ్డి,చెన్నారావుపేట నెక్కొండ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,బక్కి అశోక్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధు సుధన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,మార్కెట్ డైరెక్టర్ కోరే కుమారస్వామి, జోరు వీరయ్య,ప్రతాప్ రెడ్డి, జయేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మేకల నర్సయ్య, గూళ్ళ పాడు మాజీ సర్పంచ్ కట్టయ్య, పోలేపెల్లి భిక్షపతి, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజయ్,చేవ్వ వెంకన్న,బక్కన్న, జేపాల్ రెడ్డి, చిట్టె రవి,మెంతుల రమేష్, తోట రాము, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు,కుండే సదయ్య,సంపత్, కొల విజయ్,హంస భద్రయ్య, జేట్టబోయిన భద్రయ్య, హంస వీరస్వామి,మౌనిక్ రెడ్డి, జెట్టబోయిన రాజు,సిద్ధ సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన రవీంద్ర



**వలిగొండ తరంగాలు/**
పట్టణ కేంద్రంలోని మధిర గ్రామమైన మల్లేపల్లి కి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు పల్లెర్ల యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు ఐటిపాముల రవీంద్ర ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ పల్లెర్ల సుధాకర్ పల్లెర్ల రామచంద్రం పనుమటి కిషన్ పల్లెర్ల మురళి పల్లెర్ల సహదేవ్ పల్లెర్ల మత్స్యగిరి పల్లెర్ల కిరణ్ పల్లెర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు

## వివాహా వలిమా వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పి ఏ సి ఎస్ చెర్మన్ మచెందర్.

**జహీరాబాద్తరంగాలు/**
నిన్న రాత్రి జహీరాబాద్ పట్టణం లోని పటేల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మహ్మద్ గోరే మియా కుమారుని వలిమా వేడుకల్లో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పిఎసిఎస్ చెర్మన్ మచెందర్, హొూతి బి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పర్వేజ్ పటేల్ ,మాజీ సర్పంచులు చిన్న పటేల్ ,జగదీష్, మండల స్ టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్ ,యువ నాయకులు భీమ్ రావ్ రాథోడ్ రవి ముదిరాజ్ జగన్ రెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# కనీస వేతనాలు జీవోను అమలు చేయాలి





**-తాసిల్దార్ కు వినతి పత్రం**

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట :**
కనీస వేతనాల జీవోను అమలు చేయాలని కోరుతూ తాహసిల్దార్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మికులతో ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షురాలు శివ నాగరాణి పిలుపు నిచ్చారు. కనీస వేతనాల జీవోను అమలు చేయాలని కోరుతూ నేడు ఉదయం 10 గంటలకు ( 28వ తేదీ సోమవారం) తాహసిల్దార్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మికులతో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షురాలు శివ నాగరాణి సన్నద్ధులు కావాలన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం మేస్త్రులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట కళ్యాణ్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. షేర్ మహద్ పేట గ్రామంలో గత వారం రోజులుగా వ్యవసాయ కూలీలు స్వచ్ఛందంగా తమకు కూలి రేట్లు పెంచాలని కోరుతూ చేస్తున్న సమ్మెకు వారు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం కూలీలకు కనీస వేతనం ఇవ్వాలని, జీవో నెంబర్ 73ను 2012 వ సంవత్సరంలో విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం ఇప్పుడు కూలీలకు కలుపు తీత, ఇతర తేలకపాటి పనులకు కనీసం మన ప్రాంతంలో 438 రూపాయలు ఇవ్వవలసి ఉన్నది కానీ కూలీలు అడిగేది గొంతెమ్మ కోరికలని, కూలి పెంచేది లేదని వచ్చే సంవత్సరం పెంచుతామని రకరకాల కారణాలతో కూలీలను రైతులు పాలయాపన చేస్తున్నారని అన్నారు. కూలీలు అడిగే కనీసం 300 రూపాయలు కూలిని ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు కూడా సహృదయంతో ఆలోచించి కూలీలు అడిగిన కూలి రేట్లు ఇవ్వాలని కోరారు. కూలి రేట్లు కోసం జరిగే ఉద్యమంలో వ్యవసాయ కూలీలకు వ్యవసాయ కార్మిక సంఘం అండదండలుగా ఉంటుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని కూలి రేట్లు పెంపు కోసం కృషి చేయాలని నేడు జరిగే తహసిల్దార్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో కూలీలు, మేస్త్రుల్లు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాకనబోయిన లింగారావు, జుజ్జువరపు వెంకట రావు, మేస్త్రులు, కూలీలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో జనగామ విద్యార్థులకు బంగారు పథకాలు



**తరంగాలు/జనగామ:**
హనుమకొండ జిల్లా కాజీపేట పద్మశాలి భవన్ లో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కాజీపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జనగామ జిల్లా కేంద్రానికి చెందిన విక్టరీ షోటా ఖాన్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవసం చేసుకున్నారని కరాటే మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ఒక ప్రకటణలో తెలిపారు.అండర్ 12 సంవత్సరాల పర్పుల్ బెల్ట్ విభాగంలో ఓ అక్షిత్ మణివర్ధన్ బంగారు పథకం,ఆరంజ్ బెల్ట్ విభాగంలో ,సామ్యూల్ జాన్,జెస్సిక బంగారు పథకాలు, దీక్షిత, రజతపథకం,లోహిత్ కాంస్య పథకం గెలుపొందారు. అండర్ 8 సంవత్సరాల విభాగంలో శ్రీరాం,సాయినిధి,వర్షిణి బంగారు పథకాలు సాధించగా అవంతిక, కృత్విక్ లు రజత పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను విక్టరీ షోటోఖాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు నర్మద, విజయ్,మాస్టర్లు సంతోష్ కుమార్,నాగ మహేష్, రామ్మోహన్, చంటి,పాపారావు, ధనరాజ్, రచ్చ శీను,అన్వర్ తదితరులు అభినందించారు.

# జర్నలిస్టుల రక్షణకు చట్టాన్ని తీసుకురావాలి

**-కేంద్రాన్ని కోరిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా**




**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో**
న్యూఢిల్లీ దేశంలో జర్నలిస్టుల భద్రత రక్షణ కోసం ఒక చట్టాన్ని తీసుకురావాలని కేంద్రాన్ని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) కోరింది.దేశంలో మీడియా సిబ్బంది అరెస్టులు తప్పుడు నిర్బంధాలు బెదిరింపు లపై ప్రెస్ కౌన్సిల్ సభ్యులు గుర్బీర్సింగ్ రూపొందించిన నివేదికను పీసీఐ ఆమోదించింది.అయితే కౌన్సిల్ చైర్పర్సన్,సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రంజన్ ప్రకాశ్ దేశారు నుంచి ఈ విషయంలో భిన్నాభిప్రాయం వ్యక్తమైనప్పటికీ నివేదికకు సమర్ధన లభించటం గమనార్హం.ఈ నివేదిక కేంద్రానికి ప్రధానంగా మూడు ప్రతిపాదనలను చేసింది.అందులో మొదటిది దేశంలో జర్నలిస్టుల రక్షణ భద్రత కోసం జాతీయ చట్టాన్ని ప్రకటించటం.అలాగే,ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యాక్ట్కు మరిన్ని అధికారాలు కలిగించాలనీ,ఫోర్త్ ఎస్టేట్గా పిలవబడే మీడియాతో వ్యవహరించే విధానంపై పోలీసులకు అవగాహన కల్పించటం చట్టాన్ని అమలు పరిచే సంస్థల ప్రవర్తన నిబంధనలను క్రోడీకరించాలని నివేదిక పేర్కొన్నది.

## గ్రామాలలో మంచినీటి వాటర్ ఫిల్టర్లకు కరెంటు కట్

**తరంగాలు,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని పలు గ్రామాలలో కరెంట్ బిల్లు కట్టలేదని వాటర్ ఫిల్టర్ మీటర్ వైరుకట్ చేసిన విద్యుత్ అధికారులు. దీనిపై లైన్మెన్ ను వివరాలు అడగగా బకాయిలు ఉన్నందున కట్ చేశామని తెలిపారు. ఇదే విషయం పంచాయతీ కార్యదర్శిలను అడగగా గ్రామాలలో నిధులు లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన విద్యుత్ అధికారులు ప్రజల అవసరాలకు ఉపయోగపడే మంచినీటి సమస్యను తీర్చేది పోయి వారే ఇబ్బందులకు గురి చేస్తే ఎలా అన్నారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడం వలన ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు అంటున్నారు. గతంలో ప్రజాప్రతినిధులు ఉన్నప్పుడు చూసి చూడనట్టు పోయిన విద్యుత్ అధికారులు ఇప్పుడు ఇలా చేయడం ఇబ్బందిగా ఉందని ప్రజలు అంటున్నారు . ప్రజా ప్రతినిధులు వచ్చేవరకు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత విద్యుత్ అధికారులు, ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని ప్రజలకు సహకరించాలని ప్రజలు కోరారు

## ఘనంగా బిఎస్పీ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

### -అన్ని దానల కన్నా రక్త దానం మిన్న:కూరెళ్ల సురేష్



**తరంగాలు,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండల బిఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు కూరెళ్ల సురేష్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో జేఏఎస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించిన స్నేహితులు కుటుంబ సభ్యులు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన దాతలు పాల్గొని రక్త దానం చేశారు.ఈ సందర్భంగా కూరెళ్ల సురేష్ మాట్లాడుతూ అన్ని దానలా కన్నా రక్త దానం చాలా గొప్పది ఒక నిండు ప్రాణానికి ప్రాణం పొసే దేవుళ్ళు నా జన్మదిన వేడుకల సందర్భంగా రక్త దానం చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు,స్నేహితులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

### జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వర్లు



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో జగ్గయ్యపేట ఎన్టీఆర్ జిల్లా**
దీపావళి కి భద్రతా ప్రమాణాలు పాటించాలని,ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళిని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని జగ్గయ్యపేట సీఐ పి వెంకటేశ్వర్లు ఇటు ప్రజలకు అటు షాపు నడుపుతున్న వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. అనుమతులు లేకుండా బాణాసంచ దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ పి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు.ఈ సందర్భంగా సీఐ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలం పరిధి లోని ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచ దుకాణాలు ఏర్పాటు చేసిన,సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా తయారీ, విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో చిల్లకల్లు ఎస్ఐ టి.సూర్య శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్,బాణ సంచ దుకాణాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ,ఆర్థిక సహాయం..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నెక్కొండ మండలం గొల్లపల్లి (గేట్ పల్లి) గ్రామానికి చెందిన కంటే తిరుపతమ్మ ఇటీవల మృతి చెందింది.విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్,గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదారపు మహేందర్,బీసీ సెల్ అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్, గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ వంగరాజు, బాదావత్ ప్రశాంత్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొనికి కుమారస్వామి, చల్ల లింగయ్య,పెద్దకాసు రవికుమార్, అవినాష్, బంగారు మల్లేష్, బంగారు చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వాసి కొడారికి వెంకటేష్ కు మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ అవార్డు




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
మూడు దశాబ్దాలుగా సమాజంలోని సామాజిక రుగ్మతల నిర్మూలనకు, పిల్లల హక్కుల రక్షణ, నాణ్యమైన విద్య కోసం, మహిళలకు, వికలాంగులకు, వయోవృద్ధులకు మనోధైర్యం కలిగిస్తూ, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు "మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ అవార్డు" రావడం ఎంతో ఆనందంగా ఉందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని షోయబుల్లాఖాన్ హాల్లో "బహుజన సాహిత్య అకాడమీ" తెలంగాణ రాష్ట్ర ఏడవ వార్షికోత్సవం సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధ కృష్ణ, సినీ గేయ రచయిత, మౌనశ్రీ మల్లిక్ చేతులమీదుగా "మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ పురస్కారం" అందుకున్నరు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు "మహాత్మా జ్యోతిరావు పూలే " ఆలోచనలు ఆశయాల కోసం పనిచేస్తున్న తనకు మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు రావడంతో సామాజిక బాధ్యత మరింత పెరిగిందని ఆయన అన్నారు. నేడు సైన్స్ ఎంతో అభివృద్ధి చెందినా, ఆదునిక సమాజంలో బాణామతి, చేతబడి లాంటి మూఢనమ్మకాలు ఉండడం విచారకరమని ఆయన అన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన కోసం చట్టం రావాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారుల సంఘం బాద్యునిగా నిత్యం దోపిడీకి, కల్తీకి గురవుతున్న వినియోగదారులను చైతన్యం చేస్తున్నాని ఆయన తెలిపారు. యువతీయువకుల కోసం స్వయం ఉపాధి అవకాశాలపై వారికి అవగాహన కల్పిస్తూ, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఫదకాల పై సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళలకు, వికలాంగులకు, వయోవృద్ధులకు అండగా ఉంటూ వారి హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దళిత బహుజనుల హక్కుల పరిరక్షణ కోసం , వారి సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ప్రపంచ మేథావి,భారత రాజ్యాంగ నిర్మాత , రిజర్వ్ బ్యాంక్ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో కరెన్సీ నోట్ల పై ముద్రించాలనే ఉద్యమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తన సామాజిక సేవలను గుర్తించిన "బహుజన సాహిత్య అకాడమీ" జాతీయ కమిటీ చైర్మన్ నల్లా రాదాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు సుబ్రహ్మణ్యన్, కర్ణాటక




రాష్ట్ర అధ్యక్షులు ఎన్ డి వెంకాయమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యులు ఎన్ ఫణి కుమార్, అధ్యక్షులు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర కమిటీ సభ్యులకు మరియు జాతీయ అవార్డుల ఎంపిక కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ మహ్మద్ షానూర్ బాబా,సభ్యులు మైలారం జంగయ్య, ననుబాల మల్లయ్య యాదవ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జగ్గయ్యపేటలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### -నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా :**
పెనుగంచిప్రోలు మండలం,అనిగండ్లపాడు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.ముందుగా అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**-ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ....**

తెలుగుదేశం పార్టీ రాజకీయాల కోసమే కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తుందని, అందులో భాగంగానే దేశంలో ఎక్కడా ఏ రాజకీయ పార్టీ తీసుకోలేని నిర్ణయంతోకష్టపడిన కార్యకర్త కుటుంబాలను ఆదుకోవడం కోసం 100 రూపాయలతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.ప్రతి టీడీపీ కార్యకర్త విధిగా 100 రూపాయలతో కట్టి సభ్యత్వం నమోదు చేసుకుంటే 5 లక్షల రూపాయల భీమా వర్తిస్తుందని, అలాగే మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు తెలుగుదేశం పార్టీ ఇచ్చేలా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో ఆలోచించి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం హర్షించదగిన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, ఎంపీటీసీ పొందూరి విజయలక్ష్మి, వివిధ హెూదాలలో ఉన్న గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

**తరంగాలు /నల్లబెల్లి:**
బొలెరో వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం 08.30 గంటలకు రంగాపురం గ్రామానికి చెందిన బండారి లక్ష్మి భర్త (కీర్తిశేషులు) చంద్రయ్య,వయస్సు 80 కులం మాల,వృత్తి గృహిణి, తన చెల్లెలు కూతురు అయిన బండారి సుజాత ఇంటికి వెళ్లి తిరిగి వస్తుంది. ఈ క్రమంలో టీ ఎస్ 24టీ 6937 నెంబర్ గల భారత్ గ్యాస్ సిలిండర్ల లోడ్ తో ఉన్న బొలెరో వాహనాన్ని నడుపుతున్న మన్నె నరేష్ తండ్రి సమ్మయ్య వయస్సు 26,కులం మాల,వృత్తి డ్రైవర్ గ్రామం నల్లబెల్లి అను అతడు వాహనాన్ని అతి వేగంగా అజాగ్రత్తగా వెనక్కి రివర్స్ తిసే క్రమం లో వెనక ఉన్న లక్ష్మిని గమనించ కుండా నడిపి ఆమెను డీ కొట్టగా తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందింది .మృతురాలి చెల్లి కుమారుడు బట్టు సాంబయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ బాబు తెలిపారు .

## నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి ఆశీర్వధించిన

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**తరంగాలు/ నడికూడ**
నడికూడ మండలంలోని నార్లపూర్ గ్రామం లో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బుజ్జమ్మ -శనిగరపు సాంబయ్య మనవరాలు చి"వంశీ ప్రియా నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి ఆశీర్వధించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. అనంతరం చిన్నారికి చిరు కానుకను ఎమ్మెల్యే అందిచారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, నార్లపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి రాజయ్య, మండల సమన్వయ కమిటీ సభ్యుడు పెద్దబోయిన రవీందర్ యాదవ్, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు శనిగరపు సాంబయ్య, మాజీ ఉపసర్పంచ్ కొమురవెల్లి సాధనందం, సీనియర్ నాయకులు మెరుగు కొమురయ్య, ఓనగోని సంతోష్, బోగి నాగరాజు, నిగ్గుల రవీందర్, బండ అశోక్, భైరగోని శ్రీనివాస్, ఓనగోని చంద్ర మౌలి, కొమురవెల్లి ప్రకాష్, భైరగోని రాజేందర్, ఓనగోని రామకృష్ణ, కొత్తపెల్లి విజేందర్, ఓరుగంటి భార్గవ్, భైరగోని బచ్చయ్య, నాగపూరి సారంగా పానీ, కొమురవెల్లి వీరేశం, కలకోటి వీరాస్వామి, శనిగరపు అమితాబచ్చన్, రమేష్, కడ్డీ, పోషయ్య, పెద్దబోయినా రాజయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న చల్లా



**తరంగాలు/ పరకాల**
ఆదివారం రోజున పరకాల పట్టణ టీ న్యూస్ రిపోర్టర్ దాసరి రమేష్ ద్వితీయ కూమార్తె యొక్క వివాహ మహెూత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. వీరితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పిఎసిఎస్ చైర్మన్, పరకాల మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,భట్టి విక్రమార్క మల్లు
-5 సంవత్సరాలలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు
-ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో మహిళలకు ప్రత్యేకంగా ఎం.ఎస్.ఎం.ఈ. పార్క్ ల ఏర్పాటు
-ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులను మహిళా సంఘాల ద్వారా సరఫరా చేసేందుకు ప్రణాళిక
-మహిళాభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలువనున్న తెలంగాణ
-మహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి రూ.400 కోట్లు చెల్లిస్తున్న ప్రజా ప్రభుత్వం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** సమీకృత జిల్లా కలెక్టరేట్ బస్ స్టాప్ షెల్టర్,స్త్రీ టి స్టాల్, లేడీస్ లాంజ్,ఉద్యోగుల భోజనశాల,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ పై తాము నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్,అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ లతో కలిసి కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన బస్ స్టాప్ షెల్టర్, స్త్రీ టి స్టాల్, కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించారు.ఇందిరా మహిళా సంఘాల సభ్యులతో ఉప ముఖ్యమంత్రి ముచ్చటించారు.మహిళా సంఘాలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలు, వడ్డీ లేని రుణాలతో ఎటువంటి వ్యాపారాలు చేస్తున్నారు,లాభసాటిగా నడపడానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,గత ప్రభుత్వ హయాంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు బంద్ చేశారని, ఇందిరమ్మ రాజ్యం రాగానే మహిళలకు మరో సారి వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పున: ప్రారంభించామని అన్నారు. వడ్డీ లేని రుణాలపై మహిళా సంఘాలకు సమాచారం అందించాలని, వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందని, మహిళా సంఘాల దగ్గర వసూలు చేయడానికి వీలు లేదని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.గతంలో మాదిరిగా మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.స్వయం మహిళా సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీనివల్ల మహిళలు కొంత ఆదాయం సంపాదించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నదని అన్నారు. మహిళలను మహాలక్ష్మి గా కొలుస్తామని, స్త్రీలను గౌరవించుకునే విధంగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 48 గంటల్లో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని,టికెట్ ఖర్చులను ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని అన్నారు.ప్రతి నెలా 400 కోట్ల రూపాయల ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కొరకు చెల్లిస్తున్నామని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళలచే ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పన కార్యక్రమం చేపట్టామని తెలిపారు.ఇండ్లలో వినియోగించే గ్యాస్ సిలిండర్ కు సబ్సిడీ పై 500 రూపాయలకే సరఫరా చేస్తున్నామని అన్నారు.మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం బాగు పడుతుందని ప్రభుత్వం భావించి వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టిందని అన్నారు.మహిళలకు అందించే రుణాలతో వ్యాపార యూనిట్లను ఏర్పాటు చేయడం వల్ల మంచి లాభాలు వస్తాయని అన్నారు. జుజ్జుల్ రావుపేట కు చెందిన రాణి,తన వ్యవసాయ క్షేత్రంలో చేపలు, రొయ్యల చెరువు,పాడి,నాటుకోళ్ల ఫారం,గొర్రెల పెంపకం, కూరగాయలు,సేంద్రీయ వరి సాగులు చేపట్టి, నెలకు 2 లక్షల పైగా కలెక్టర్ కంటే ఎక్కువ ఆదాయం వస్తుందని, ఇంకో 4 గురిని పనిలో పెట్టుకొని,ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు.ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు 20 వేల కోట్ల పైగా వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇప్పించడం జరుగుతుందని,రాబోయే 5 సంవత్సరాల్లో లక్ష కోట్లు అందిస్తామని దీనికి పూర్తి స్థాయిలో ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని అన్నారు.మహిళలు తీసుకున్న రుణాలతో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు చేయాలని,దీనికోసం అవసరమైన శిక్షణ,తోడ్పాటును కూడా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు.ప్రతి శాసనసభ నియోజకవర్గ పరిధిలో మహిళలకు ప్రత్యేకంగా చిన్న,చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు ఎం.ఎస్.ఎం.ఈ.పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని,స్థలాల ఎంపిక జరుగుతుందని, అక్కడ రోడ్లు, కరెంట్,డ్రైన్ మొదలగు మౌళిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుందని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే పరికరాలకు మార్కెట్ కూడా ప్రభుత్వమే కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.మహిళల నుంచి ప్రతిపాదనలు వస్తే మరో ఐదు వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా అందించాలని ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేసిందని, ఈ అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ సిబ్బంది ప్రభుత్వ లక్ష్యాలను అర్థం చేసుకొని గ్రామస్థాయి వరకు తీసుకొని వెళ్లి ప్రతి గ్రూపు సభ్యులకు అర్థమయ్యేలా వివరించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ మహిళల అభివృద్ధి ఉండాలని అన్నారు.ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆర్టీసీ కు లాభాలు వస్తున్నాయని,కొత్త బస్సులు అవసరం అవుతున్నాయని, మహిళా సంఘాల సభ్యుల



గ్రూప్ ల ద్వారా బస్సులు కొనుగోలు చేసి, కొనుగోలుకు ప్రభుత్వమే రుణాలు అందజేసి,అట్టి బస్సులు ఆర్టీసీకు అద్దెకు ఇచ్చే ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వివరించారు.భవిష్యత్తులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో కూడా మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని అన్నారు. మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వానికి ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళలకు ఆదాయం సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో వ్యవసాయ ఆధారితం అధికంగా ఉంటారని, మన దగ్గర పండే పంటలకు అనుగుణంగా చిన్న, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు కూడా ప్రణాళికలు తయారు చేస్తున్నామని,ఇందులో కూడా మహిళలను భాగస్వామ్యం చేయనున్నట్లు వెల్లడించారు.ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో మహిళా సంఘాల సభ్యులచే మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీని వల్ల 14 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు.మన జిల్లాలో స్త్రీ టీ స్టాళ్లను బస్టాండ్, రైల్వే స్టేషన్ మొదలగు జనసంచారం గల ప్రదేశాలలో ఏర్పాటు చేశామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని మాట్లాడుతూ, ప్రభుత్వ తోడ్పాటుతో మహిళా సంఘాలు బలపడి, ఆర్థిక పరిపుష్టిని సాధిస్తాయన్నారు. జుజ్జుల్ రావుపేటకు చెందిన రాణి, తమకు చెందిన భూమిలో 6 లక్షల రుణం తీసుకొని,చేపల,రొయ్యల చెరువు, పాడి,గొర్రెల పెంపకం,సేంద్రీయ వరి,కూరగాయల సాగు,నాటు కోళ్ళ పెంపకం తదితరాలు చేపట్టి,నెలకు సుమారు 2 లక్షలు సంపాదిస్తున్నట్లు,మరో 4 గురికి పని చూపి,ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ,శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ,డిఆర్డీవో సన్యాసయ్య,డిఆర్వో ఎం. రాజేశ్వరి,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి కాటమయ్య రక్షక కవచ కిట్లు పంపిణీ

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** బోనకల్ మండలం : అర్హులైన ప్రతి ఒక్కరికి కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు బోనకల్ మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్.నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, చేప పిల్లల పంపిణీ, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను పంపిణీ చేశారు.ముందుగా తూటికుంట్ల గ్రామంలో పర్యటించి తూటికుంట్ల నుండి గోవిందాపూర్ (ఎల్) వరకు సి.ఆర్.ఆర్.నిధులు 3 కోట్ల 95 లక్షల వ్యయంతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు,బ్రాహ్మణ పల్లి గ్రామంలో రాపల్లి నుండి బ్రాహ్మణపల్లి వరకు 2 కోట్ల 45 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు,కలకోట గ్రామంలో ఆళ్లపాడు నారాయణ పురం రోడ్డు నుండి కలకోట నారాయణ పురం రోడ్డు వరకు ఒక కోటి 50 లక్షలతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.బోనకల్ మండలంలోని రెండు లక్షల చేప పిల్లల పంపిణీలో భాగంగా కలకోట పెద్ద చెరువులో లక్ష ఇరవై ఒక్క వేల చేప పిల్లలను విడుదల చేయుటకు చేప పిల్లల పంపిణీ చేసి మంత్రి ప్రారంభించారు.కలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను ఉప ముఖ్యమంత్రి పంపిణీ చేసి మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఒక్కరికి కాటమయ్య కవచ రక్షక కిట్లను అందించడం జరుగుతుందని,గీత కార్మికుల క్షేమం గురించి,ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచించి కాటమయ్య రక్షక కవచ కిట్టును రూపొందించడం జరిగిందని అన్నారు.అనంతరం చిరునోముల గ్రామంలో పర్యటించి 3 కోట్ల 20 లక్షలతో చిరునోముల నుండి డబ్బాకుపల్లి వరకు నిర్మించనున్న బి.టి.రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ముదిగొండ మండలానికి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గణేష్, ప్రజా ప్రతినిధులు,బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి,ఎక్సైజ్ అధికారులు,గౌడ సంఘం ప్రతినిధులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో భార్యాభర్తలు కొత్త దొంగల ముఠా






**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట :** భార్య భర్తలు మోసం ఇల్లమద్దిలో రెక్కీ నిర్వహించి చిన్నపిల్లకాయలను ఎత్తుకుపోతున్న బ్యాచ్ దండం మీద చీరలు లంగాలు టవల్స్ ఎత్తుకుపోతున్నారు మూడవ మోసం ఫేక్ ఫోన్ పే తో డబ్బులు కొట్టినట్టు చూయించి పెట్రోల్ బంకులో మోసాలకు తలపడుతున్నారు ముళ్లపాడు హైవే రోడ్డు దగ్గరలో ఉన్న పెట్రోల్ బంకులు వీరు మోసానికి పాల్పడ్డారు జగ్గయ్యపేట విద్యానగర్లో దండం మీద లంగాలు టవల్స్ సారీస్ ఎత్తుకు వెళుతున్న నైజం పెనుగంచిపోలు ఏరియా తుఫాన్ కాలనీలో చిన్నపిల్లల్ని ఎత్తుకు వెళ్ళటానికి రిక్కీ నిర్వహించారు విరి మీద అనుమానం రావడంతో పారిపోవడం జరిగింది.మీరు తోలుతున్న బండి పల్సర్ బండి దానికి నెంబర్ ప్లేట్ లేదు వీరిని పట్టుకుంటే చాలా నిజాలు తెలిసే అవకాశం ఉంది దయచేసి ఇయర్ ఎవరికైనా తెలిసి ఉంటే ఈ నెంబర్ కి కాల్ చేయగలరు.9398194944


# నేడు క్యాంపు కార్యాలయంలో పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు

-వివరాలు వెల్లడించిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలను ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఈ నెల 28వ తేదీన సోమవారం (రేపు) నిర్వహించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు కేక్ కటింగ్ అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు.కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పొంగులేటి శీనన్న అభిమానులు,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై పుట్టిన రోజు వేడుకలతో పాటు రక్తదాన శిబిరం,బైక్ ర్యాలీని విజయవంతం

# పాల్వంచలో పలు శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :** పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని,ఆశీర్వదించారు.పాల్వంచ పట్టణ పరిధిలోని శ్రీనగర్ కాలనీ నివాసి,కేటీపీఎస్ ఉద్యోగి బొల్లెపోగు రవి కుమారుని వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. కరకవాగు నివాసి, కాంగ్రెస్ నాయకులు భట్టు మురళి కుమార్తె పుష్పాలంకరణ వేడుకల్లో కొత్వాల పాల్గొని, చి ం ం జీ వి ని ఆశీర్వదించారు.కేటీపీఎస్ ఏఈ శిలిగాం భానుమహేష్ కుమార్తె ఓణీల అలంకరణ మహోత్సవంలో కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు.పాత పాల్వంచ నివాసి వడ్లమూడి శ్రీలక్ష్మి స్వగృహంలో ముత్యాలమ్మతల్లి పూజాకార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, మాలోత్ కోటి నాయక్, ఉండేటి శాంతివర్ధన్, కేటీపిఎస్ కార్మిక నాయకులు చరుగుండ్ల రమేష్, తోట కోటేశ్వరరావు, బర్ల పాపారావు,తదితరులు పాల్గొన్నారు.

## ఫాల్కన్ ఎక్స్ అనుబంధ సంస్థ



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో**

బోసన్ మోటార్స్ రూపొందించిన ఇంటిలిజెంట్ ఎలక్ట్రికల్ లైట్ యుటిలిటీ వెహికల్ డ్రైవర్ లెస్ క్యాబిన్ ట్రక్ ను సంస్థ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్... శాన్ జోస్ మేయర్ మట్ మహన్, మిల్పిటాస్ మేయర్ కార్మెన్ మోంటనో లతో కలిసి ఆవిష్కరించారు.ఏపీలో ఆరంభమైన బోసన్ మోటార్స్ అంతర్జాతీయ స్థాయికి ఎదగడం ఆనందంగా ఉందని మంత్రి లోకేష్ హర్షం వ్యక్తం చేశారు.అనంతరం బోసన్ సంస్థ కార్యాలయంలో పలువురు పారిశ్రామికవేత్తలు మంత్రి లోకేష్ తో భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వాన ఏపీలో పరిశ్రమల స్థాపనకు మెరుగైన ఎకోసిస్టమ్ ఏర్పాటు చేశామని, సరైన ప్రతిపాదనలతో వస్తే పరిశ్రమలస్థాపనకు సింగిల్ విండో విధానం ద్వారా వెనువెంటనే అనుమతులతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించి,ప్రోత్సాహకాలు కూడా ఇస్తామని తెలిపారు.

# డి.ఎ ప్రకటించినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టికి ఉద్యోగుల కృతజ్ఞతలు

**-ఖమ్మంలో ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి కృత్ఞతలు తెలిపిన ఉద్యోగ జెఏసి నేతలు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

క్లిష్టసమయంలో సైతం ఉద్యోగులపై మమకారంతో డి ఏ ప్రకటించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు ఉద్యోగ సంఘాల నేతలు కృత్ఞతలు తెలిపారు.ఆదివారం ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగ సంఘాల నేతలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సత్కరించారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా ఉద్యోగుల గురించి ఆలోచించిన ప్రభుత్వం నిజంగా ఉద్యోగ పక్షపాతీ అని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఉద్యోగుల బాగోగులు అలోచించి డి ఏ ప్రకటించడం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నది సాహసొపేపేత నిర్ణయమని నేతలు పేర్కొన్నారు.ఇందుకు రాష్ట్ర జె ఏ సి అధ్యక్షులు మారం జగదీశ్వర్ సైతం హర్షం వ్యక్తం చేశారాన్నారు.అలాగే నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జేఏసీ వాయిస్ చైర్మన్ దేవరకొండ సైదులు, టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవోస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్,



గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాల్లూరి శ్రీకాంత్, ఎర్రా రమేష్, ఆంజనేయులు, పెద్దినేని రాధాకృష్ణ,సగ్గుర్తి ప్రకాశరావు,రుక్మారావు,శంకర్, అస్లాం,మట్టా శ్రీను,తదితరులు పాల్గొన్నారు.ఉద్యోగులంతా మా కుటుంబసభ్యులే ..రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉద్యోగి యోగక్షేమాలు చూడటం మా ప్రభుత్వ భాధ్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరూ మా కుటుంబ సభ్యులని అన్నారు. కేవలం డి ఏ లే కాకుండా ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలి

**– తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి....**

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీపావళి పర్వదినం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి లబ్ధిదారుల లిస్టు సిద్ధం చేయనుంది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల కు తెలంగాణ రాష్ట్రంలోని12 769 గ్రామాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండల తెలంగాణ ఉద్యమకారుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని ప్రజా పాలన దరఖాస్తులలో తెలంగాణ ఉద్యమకారులకు ఒక కాలం ఏర్పాటు చేసి ఉద్యమకారుల యొక్క వివరాలను సేకరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న119 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరులో ప్రతి నియోజకవర్గంలో,ప్రతి మండలం,ప్రతి గ్రామంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పించాలని ఉద్యమకారుల సంఘం ఏకగ్రీవ తీర్మానం చేయడం



జరిగింది.తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా తెలంగాణ ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కోసం కృషి చేయాలని మనవి చేయుచున్నాము.తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక సందర్భాలలో ఆర్థికంగా నష్టపోవడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ప్రతి సంక్షేమ పథకంలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.నిధులు, నియామకాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి,పొన్నాల కోమల్ రెడ్డి,దొనికి రవి,చీర చేరాలు, బట్టు దేవయ్య,ముడుసు కొమ్మాలు,రాచకొండ యాదగిరి,పరకాల బిక్షపతి, అల్లి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు .

## మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ని పరామర్శించిన

**-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**తరంగాలు/ పరకాల**



మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి గంగుల లక్ష్మీ నర్సమ్మ ఇటీవల మరణించిన నేపథ్యంలో అదివారం కరీంనగర్లోని గంగుల కమలాకర్ నివాసానికి వెళ్లి లక్ష్మీ నర్సమ్మ(85) చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు...

# ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి.

**-ఉద్యమకారుల స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు.**

**తరంగాలు/ఖమ్మం టౌన్/**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక అమరవీరుల స్తూపం దగ్గర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు ,ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు కొన్ని హామీలను ప్రవేశపెట్టింది. ప్రతి ఉద్యమకారుడుకి 250 చదరపు గజాల స్థలాన్ని ఇస్తానని , అమరవీరుల కుటుంబాలను



ఆదుకుంటామని ,అమరవీరుల కుటుంబాలకు 25 వేల రూపాయల పెన్షన్ ని ఇస్తానని చెప్పటం జరిగింది. కావున మీకై మీరే పొందుపరిచారు, మాట ఇచ్చారు, కాబట్టి ఆ మాటను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. ఇప్పుడు కూడా ఆరు గ్యారెంటీల పథకంలో తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలాన్ని ఇస్తానని వాగ్దానం చేశారు. మాకు సోనియా గాంధీ మీద అపారమైన విశ్వాసం నమ్మకం ఉన్నది . ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుచున్నాము . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్ ,బచ్చల పద్మాచారి, రాచమల్ల ఉమా యాదవ్, లింగన్న బోయిన సతీష్, రెడ్డబోయిన వరలక్ష్మి ,ఎస్ డి బురాన్, శ్రీనివాస్ నాయక్, ఆసిఫ్ ,పెళ్లూరు విజయకుమార్ ,వసీం, నవీన్, కామని అనంతలక్ష్మి ,స్వరూప, ధనలక్ష్మి, యాక లక్ష్మి, జయ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :**

వర్ధన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యకారుల సమావేశం మండల అధ్యక్షులు మహ్మద్ అన్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఉద్యమ కారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఉద్యమకారులు అనేక వ్యయ ప్రయాసలు,ఒత్తిడిలు తట్టుకొని కేసుల పాలు కావడం తో పాటు బైండొవర్లు, పోలీస్ నిర్భంధాలను ఎదురుకొని రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా పనిచేశారు.రాష్టం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించకుండా నిర్లక్ష్యనికి గురిచేసింది. దానివల్ల ఉద్యమకారులు మనోవేదన చెందడం జరిగిందన్నారు. ఉద్యమకారుల బాధను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, ఆర్థికంగా ఆదుకుంటామని చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచిన ఇప్పటి వరకు కాలయాపన చేస్తూ వస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే జార?ండ్ రాష్టంలో ఇచ్చిన విధంగా 250 గజాల ఇంటిస్థలం, 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, నెలకు 25000 వేల పెన్షన్, కుటుంబానికి ఆరోగ్య భద్రత కార్డు, బస్ పాస్,రైలు పాస్ కల్పించి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఉద్యమకారులను ఆదుకొని తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల మండల అధ్యక్షులు మహ్మద్ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, మహేశ్వర వేణు,సమ్మెట యాదగిరి,జన్ను నర్సయ్య,మన్నూరు సోము, తిరుపతి సురేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి మాడి శెట్టి లక్ష్మణ్, రాజు నాయక్, గడ్డల బాలరాజు,బొజ్జ ప్రభాకర్,ఐత ప్రవీణ్,వెంకటరమణ,కేదారి, చందులాల్,చెన్నయ్య,గడ్డం అశోక్, చారి,సాయన్న,కన్నం కుమార్, దుబ్బ సాగర్,వన్నాల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# రాశి సీడ్స్ కంపెనీవిత్తనాలతో రైతన్నలకు సిరులు

**-వరంగల్ టెరిటరీ మేనేజర్ రాజిరెడ్డి.**

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**

దుగ్గొండి మండలము తొగర్రాయి గ్రామంలో రైతు హన్మకొండ అశోక్ భూమిలో రాసి సీడ్స్ రాసి షిఫ్ట్ అనే పత్తి రకం పైన పత్తి ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు.దీనికి చుట్టుపక్కల గ్రామాల నుండి 150మంది రైతులు పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా రాసి సీడ్స్ వరంగల్ టెరిటరీ మేనేజర్ రాజి రెడ్డి మాట్లాడుతూ రాసి సీడ్స్ లో రాశి షిఫ్ట్ అనే పత్తి రకం త్వరగా కాపుకు వస్తుంది. ఎల్లప్పుడూ పచ్చగా ఉంటుంది.ఈ పత్తికి ఆకు వెనుక భాగాన నుగా ఉండి రసం పిలిచే పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుంది.కాయ సైజు పెద్దగా ఉండి పత్తి తీయడం చాలా సులువుగా ఉంటుంది. ఈ పత్తిలో



గింజ శాతం ఎక్కువ ఉండి రైతుకు తూకం ఎక్కువగా వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఫీల్డ్ ఆఫీసర్ రవి,నర్సంపేట వెంకటేశ్వర ఏజెన్సీస్ డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ శుభాకార్యలకు హాజరైన బి ఆర్ ఎస్ పార్టి తలకొండపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ టి. చంద్రశేఖర్ రెడ్డి



**తలకొండపల్లి తరంగాలు**

ఈరోజు తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కోల సత్తయ్య కుమారుడు కోల శ్రీను వివాహా కార్యక్రమము మరియు గట్టు ఇప్పలపల్లి బి ఆర్ ఎస్ నాయకుడు జీవ బంధువు కాకర్ల అఖిల శేఖర్ ల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వదూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ ఎస్పార్టీ తలకొండపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ టి చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో ప్రశాంత్ రెడ్డి, నర్సింహా, విజేందర్, జీవ, కృష్ణ, శ్రీను, కుమార్, నరేష్, అశోక్,జగన్, వెంకటేష్, నాని తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్





**-నిత్యవసర వస్తువులు అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి...**

**తరంగాలు ప్రతినిధి/ రాయపర్తి :**

రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన గాదరి యాకయ్య, కేశపురం గ్రామానికి చెందిన చిలుముల సోమయ్య లు ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందారు.ఆదివారం మృతుల కుటుంబాలను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలకు నిత్యవసర వస్తువులను అందజేసి



మానవత్వాన్ని చాటుకున్నారు.అదేవిధంగా కాట్రపల్లి గ్రామానికి చెందిన ఎండి యాకుభాష గోడకులి నడుము విరిగిపోవడంతో మంచానికే పరిమితమై ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి మృతుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు,మండల ప్రజా సేవకులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ల్యాతకుల మధుకర్ రెడ్డి,మహేందర్ రెడ్డి, ఐరెడ్డి వెంకటరెడ్డి,కాట్రపల్లి యువజన అధ్యక్షుడు ఎల్లయ్య,యువకులు వల్లపు సుధాకర్,మొగిలిగిరి పున్నమయ్య, మల్లయ్య, రమేష్,బాలు నాయక్,శీను నాయక్ ,స్వామి భాస్కర్ ,యాకయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ రైడర్స్‌లో జోష్ నింపిన పోలీస్ కమిషనర్





**తరంగాలు ప్రతినిధి /వరంగల్:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో పాటు, యువత, చిన్నారులు, వృద్దులు,పోలీసులు ఉత్సహంగా పాల్గోన్నారు. ఏ.జే పెడల్స్, ట్రై సిటి సైకిల్ రైడర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోనగా, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పచ్చా జెండా ఊపి ఈ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు.పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి హనుమకొండ చౌరస్తా, యం.జి.యం, మట్టేవాడ పోలీస్ పోలీస్ స్టేషన్ తిరిగి ఇదే మార్గం నుండి బాల సముద్రం,నక్కలగుట్ట మీదగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు.ఈ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలీస్



అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు రైడర్స్ ను ఉత్సహపర్చారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీ పాల్గోన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు,రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావచ్చని, అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ర్యాలీలో అదనపు డిసిపి రవి, ఏసిపిలు జితేందర్ రెడ్డి, అనంతయ్య, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జే పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఎలక్ట్రిషన్ మీట్






**తరంగాలు /మిర్యాలగూడ:**

మిర్యాలగూడ హనుమాన్ పేటలో జై హనుమాన్ ఎలక్ట్రికల్ షాపు వారి ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జై హనుమాన్ ఎలక్ట్రికల్ షాప్ ప్రోప్రైటర్ గుమన్ సింగ్ మాట్లాడుతూ..మావద్ద నాన్యమైన వైర్లు,స్విచ్లు,సీలింగ్ లైట్లు అన్ని రకాల కంపెనీ బ్రాండ్లు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయాన్నారు.అనంతరం మిర్యాలగూడ యూనియన్ అధ్యక్షుడు ఎన్ వి ఎన్ బ్రహ్మాచారి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఎలక్ట్రిషన్ ఎలక్ట్రిషన్ యూనియన్ లో సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. సభ్యత్వంతో పాటు ప్రతి ఎలక్ట్రిషన్ కి లేబర్ కార్డు, ఇశ్రాం కార్డు,ఐడి కార్డు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సురేష్, రవికుమార్,రాజేష్,హమీద్, నరసింహచారి,సైదులు, నాగరాజు, యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ రహస్యాలను తెలిపే గ్రంథాలను చదవాలి

**-త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం**



**తరంగాలు/రఘునాథపల్లి:**

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్,దాసన్న గూడెం గ్రామంలలో హిందూ జ్ఞాన ధర్మ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ జ్ఞాన వేదిక సభ్యులు మాట్లాడుతూ ప్రపంచం మొట్టమొదటి కృతయుగంలోనే దేవాలయాలను దేవుడు మానవరూపకంగా జన్మించి నిర్మించాడని తెలిపారు. దేవాలయంలోకి వెళ్లగానే శరీరంలోపటి జ్ఞానం గుర్తుకు వచ్చేలాగా దేవాలయాలలో గోపురం, ధ్వజస్తంభము,గంట మొదలగు నిర్మాణాలను పెట్టారని తెలిపారు.ఆనాడు పెద్దలు నిర్మించిన దేవాలయాల రహస్యాల గురించి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు దేవాలయ రహస్యముల గ్రంథంలో వివరంగా తెలిపారని ప్రతి ఒక్కరూ ఆ గ్రంథం చదవాలని హిందూ జ్ఞాన వేదిక సభ్యులు కోరారు. దేవాలయ రహస్యములు గ్రంథముతో పాటు త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 100 గ్రంథాలను ఇంటింటికి పరిచయ కార్యక్రమం నిర్వహించి అందరూ భగవద్గీతలో తెలిపిన ధర్మాలను ఆచరించి శ్రీకృష్ణ పరమాత్మ లోనికి ఐక్యం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక భువనగిరి, చేర్యాల,జనగామ,తొర్రూర్ కమిటీ సభ్యులు దేవేంద్ర, ఉపేందర్,రామరాజు, మధుకర్, శాంతి కుమార్, లక్ష్మీనారాయణ,శంకర్, అశోక్,భాస్కర్,ధన్వంతరి, సుధీర్, శివరామకృష్ణ, సుకన్య,లత,జయమ్మ,రాణి, రాజేశ్వరి,రమాదేవి, మంజుల,కవిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు





**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి..**

**తరంగాలు/ పరకాల**

ఆదివారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరకాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ. రైతుకు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయిచర్ ఉండాలి అని అన్నారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులు ఆరుగలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కటుకూరి దేవేందర్ రెడ్డి, నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, మలకపేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, శ్రీరామ్, ఏఈవో, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో "ఉచిత మధుమేహ పరీక్షా శిబిరం"

**తరంగాలు /రఘునాథపల్లి:**
లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షా శిబిరాన్ని స్థానిక గ్రామ చాయతీ ఆవరణలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రఘునాథపల్లి అధ్యక్షులు కందుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 50 మందికి పైగా అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతీ వారం ఉచితంగా ఇలాంటి శిబిరం ఏర్పాటు చేసి పెద్ద సంఖ్యలో వృద్ధులకు,యువకులకు మధుమేహ పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ప్రదీప్ కుమార్, లక్ష్మణ్,రవికుమార్,కృష్ణ కుమార్,రహీం పాషా, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




# హెచ్ఐవి,ఎయిడ్స్ అవగాహన కోసం విస్తృత ప్రచారం




**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
హనుమకొండ జిల్లాలో సెప్టెంబర్ 1 నుండి అక్టోబర్ 31 వరకు పట్టణాలు, గ్రామాలలో హెచ్ఐవి,ఎయిడ్స్ పై విస్తృత అవగాహన సదస్సులను నిర్వహించబడుతున్నాయి. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఆదివారం వరంగల్ పోలీసు హెడ్ క్వార్టర్స్ వద్ద నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఏజె పెడల్స్, ట్రై సిటి సైకిల్ రైడర్స్, టి.బి హాస్పిటల్, ఐ.సీ.టీ.సి, వర్దన్నపేట ఐ.సి.టి.సి.సంపూర్ణ సురక్ష కేంద్రం, ఆర్.డి.ఎం.ఎం. సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా టి.బి హాస్పిటల్ కౌన్సిలర్ రాపర్తి సురేష్, వర్దన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి కౌన్సిలర్ నీలారపు అశోక్ కుమార్,రుద్రమదేవి మహిళ మండలి ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వర్, సంపూర్ణ సురక్ష మేనేజర్ ఇక్బాల్ పాషా హెచ్ఐవి,ఎయిడ్స్ మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించే కృషి చేస్తున్నామన్నారు. ఆరోగ్య సంరక్షణలో జాగ్రత్తలు పాటించడం ద్వారా హెచ్.ఐ.వి నుండి రక్షణ పొందవచ్చని, ఇది నివారణకు చికిత్స కంటే మేలని అన్నారు.కేవలం అరక్షిత లైంగిక సంబంధాలు, హెచ్.ఐ.వి పాజిటివ్ గర్భిణీ నుండి పుట్టబోయే శిశువు, కలుషిత సూదులు, సిరంజీల ద్వారా మాత్రమే హెచ్.ఐ.వి వ్యాపించే అవకాశం ఉందని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, పరీక్షల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. హెచ్.ఐ.వి నిర్ధారణ వచ్చిన వారికి జిల్లా వ్యాప్తంగా ఏఆర్టి, లింక్ ఏఆర్టి కేంద్రాల్లో ఉచిత మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ సందర్భంలో వారు హెచ్ఐవి పట్ల వివక్ష చూపకూడదని, ఇది హెచ్.ఐ.వి,ఎయిడ్స్ చట్టం-2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని స్పష్టం చేశారు. సందేహాల నివృత్తి కోసం జాతీయ హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఆర్.డి.ఎం.ఎం. ఔట్రిచ్ వర్కర్లు అక్షర, కవితతో పాటు యువత, వృద్ధులు, పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# గణపతి గౌడ్ భౌతిక దేహానికి నివాళులర్పించిన



-మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి...

**తరంగాలు /నల్లబెల్లి:**
నల్లబెల్లి మండలం శనిగరం గ్రామం లో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ సోదరుడు కక్కెర్ల గణపతి గౌడ్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి వారి స్వగృహంలో గణపతి గౌడ్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చారు. మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి తో పాటు మాజీ ఎంపీపీ కక్కర్ల శ్రీనివాస్ గౌడ్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్,క్లస్టర్ ఇన్చార్జి గందె శ్రీనివాస్ గుప్తా, పాలెపు రాజేశ్వరరావు, గ్రామ నాయకులు బూర కృష్ణ, ఓరుగంటి రాజు ఉన్నారు.



**గణపతి గౌడ్ కు మోకుదెబ్బ రమేష్ గౌడ్ నివాళి ...**
గణపతి గౌడ్ పార్థీహ దేహానికి పూలమాల వేసి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ నివాళులర్పించారు. అనంతరం కీ శే. గణపతి గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊటుకూరి అశోక్ గౌడ్, పెరుమాండ్ల సదయ్య గౌడ్, ఉట్కూరి రాజేందర్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు బూర కృష్ణ గౌడ్, అనంతుల వెంకటేష్ గౌడ్,కక్కెర్ల గోపి గౌడ్, గడ్డమీది భాస్కర్ గౌడ్, శోభన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డిఏ మంజూరు చేయడం పై తెలంగాణ ఉద్యోగుల

**-జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి హర్షం చేశారు.**
**-సీఎంకు కృతజతలు తెలిపిన ఛైర్మన్ లచ్చిరెడ్డి....**



**హైదరాబాద్, తరంగాలు**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న డీఏలకు ఎట్టకేలకు ప్రభుత్వం ఓకే చెప్పింది. శనివారం రాష్ట్ర క్యాబినెట్‌లో డీఏల చెల్లింపుపై నిర్ణయం తీసుకోవడంతో తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మిగతా సమస్యలను కూడా దశల వారీగా పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వంలో నాలుగు, ప్రస్తుత ప్రభుత్వంలో ఒకటి చొప్పున డిఏలు పెండింగ్లో ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం రెండు డీఏలను ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఉద్యోగులకు కొంతమేర ఉపశమనం కలిగిందన్నారు. రాష్ట్రం ఆర్థికమైన విపత్తులో ఉన్నప్పటికీ ప్రజా పరిపాలనలో మమేకమవుతున్న ఉద్యోగుల పట్ల వారికున్న నిబద్ధతకు నిదర్శనం గా శ్రీ రేవంత్ రెడ్డి సర్కారు ఉందని నిరూపించారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్యాబినెట్ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.మిగతా డీఎలను దశలవారీగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# పస్తులు ఉండడం పది సంవత్సరాల పై మాటే

**నిత్యవసరాలకు నోచుకోని ప్రజలు**

**తరంగాలు**
(రేషన్ కార్డు పై స్పెషల్ స్టోరీ )
తెలంగాణ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుంచి రేషన్ కార్డులను ఇప్పుడు ఇస్తాం అప్పుడు ఇస్తామని కాలయాపన చేస్తుంది, గత ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి పీరియడ్లో ఉన్న రేషన్ కార్డులను ఆధార్ లింక్ చేస్తామని చెప్పి కొత్త రేషన్ కార్డు జారీ చేస్తున్న సందర్భంగా కొంతమంది కి ఉన్న రేషన్ కార్డు సాంకేతికలోపలవల్ల ఊడింది. రేషన్ కార్డ్ జాబితాలో మిస్సయిన వారు ఎన్నో ఫిర్యాదులు వస్తే రేషన్ కార్డు ఉన్నవాళ్లు కార్డు నెంబరు నమోదు చేసుకుంటే మళ్లీ కుటుంబ సభ్యుల్లో జమ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇదిగో కార్డు అదిగో కార్డు అని సుమారుగా 16 సంవత్సరాలు చేసింది, ఇక కొత్తగా పెళ్లయిన వారు వేరు కుటుంబాలు ఉంటున్న వారి సంగతి అసలుకే మార్చిందిని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొత్తగా కొలువు తీరిన ప్రభుత్వం కూడా ఇవాళ రేపు అనుకుంటూ సంవత్సరం కాలం వస్తుంది. ఇంతవరకు రేషన్ కార్డు లేదు రేషన్ లేదు వాళ్లకు బియ్యం, పప్పులు మరియు నిత్యవసర వస్తువులు కూడా ఇవ్వడం లేదని చాలామంది పల్లె,పట్టణ ప్రాంతాల్లో ఇబ్బందులకు గురవుతున్నారు.ఇదేసాకు తో రేషన్ కార్డులో పేరు నమోదు లేని వాళ్ళది రుణమాఫీ పెండింగ్లో పెట్టి వారిని మళ్లీ ఫోటోలు దింపి అప్లికేషన్లు తీసుకొని 10 -15 రోజుల్లో రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పి నిమ్మకునీరెత్తినట్లు ప్రభుత్వం కాలయాపన చేస్తుంది,రేషన్ జాబితాలో వాళ్ళ పేరు నమోదు చేయడం లేదు, వారికి రేషన్ ఇవ్వడం లేదు. కమిటీలు వేస్తున్నాము ప్రక్షాళన చేస్తున్నాము, దసరా తర్వాత దీపాలు తర్వాత సంక్రాంతి తర్వాత కథలు, కహానీలు చెప్పడం తప్ప రేషన్ కార్డులు మాత్రం ఇవ్వడంలేదని, పండుగల వేళల్లో కూడా పస్తులేనా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పోగొట్టుకున్న 11 సెల్ ఫోన్లు అప్పగింత



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
వరంగల్ కమిషనరేట్ హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్లు దొంగిలించిన,పోగొట్టుకున్న 11 ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి హనుమకొండ సీఐ వై. సతీష్ ఆదేశాలతో ఎస్ ఐ అశోక్ బాధితులకు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇప్పటివరకు హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 410 మొబైల్స్ ఫోన్స్ పోగొట్టుకున్నట్టు ఫిర్యాదులు రావడం జరిగిందని, ఇప్పటివరకు 381 మొబైల్స్ ఫోన్స్ ను ఫిర్యాదుదారులకు రికవరీ చేసి అందించడం జరిగిందన్నారు.ఇంకా పెండింగ్ లో ఉన్న వాటిని ఇతర రాష్ట్రాలలో ఉన్నట్టుగా సమాచారం తెలిసింది వాటిని కూడా తెప్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి.. మీయొక్క మొబైల్ ఫోన్స్ ను జాగ్రత్తగా ఉంచుకోవాలి. అపరిచిత వ్యక్తులకు ఫోన్స్ ను ఇవ్వరాదు.అపరిచిత వ్యక్తులు తక్కువ ధరకు మొబైల్ ఫోనులను అమ్ముతున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లో వాటిని తీసుకోకూడదు.అమ్ముతున్న వారి సమాచారము స్థానిక పోలీస్ వారికి అందించాలి. ప్రస్తుతం సైబర్ నెట్వర్క్ ద్వారా జరుగుతున్న నేరాలను అరికట్టాలి.మొబైల్స్ రిపేరుకు తీసుకువచ్చిన వారి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సి ఈ ఐ ఆర్ ఆపరేటర్ హెూంగార్డ్ అశోక్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.